# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12

శుక్రవారం, 13 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వహ్వా.. హైదరాబాద్ బిర్యానీ!

**అత్యుత్తమ వంటకాల్లో 31వ ర్యాంకు**

**అవార్డులను ప్రకటించిన 'టేస్ట్ అట్లాస్'**



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 12: బిర్యానీ... హైదరాబాద్ సంస్కృతిలో ఒక భాగం. దాని రుచికి ప్రపంచమే ఫిదా అయిపోయిందని వెల్లడించింది సుప్రసిద్ధ ఫుడ్, ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్. 2024-25 సంవత్సరానికి అందించిన వరల్డ్ ఫుడ్ అవార్డుల్లో ఇండియన్ క్విజిన్ - 2వ పేజీలో

# జమిలికి క్యాబినెట్ ఓకే

## పార్లమెంట్ ఈ సమావేశాల్లోనే ముసాయిదా బిల్లు!

## 47 జమిలి ఎన్నికలపై స్పందించిన పార్టీలు

**32** అనుకూలం

**15** వ్యతిరేకం

అభిప్రాయం తెలుపని పార్టీల్లో.. తెలుగు రాష్ట్రాల్లోని బీఆర్ఎస్, వైసీపీ, తెలుగుదేశం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 12:** జమిలి ఎన్నికలకు సంబంధించి కీలక ముందడుగు పడింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం సమావేశమైన కేంద్ర క్యాబినేట్ జమిలి ఎన్నికల బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో బిల్లుకు సంబంధించిన సాంకేతిక సమస్యలను హెూం మంత్రి అమిత్ షా క్యాబినెట్‌కు వివరించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోదీ మంత్రులకు కీలక సూచనలు చేశారు. బిల్లుపై ప్రజలకు అవగాహన కల్పించి, ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని మంత్రులకు ప్రధాని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న క్రమంలో దీనిపై ఏకాభిప్రాయం సాధించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ - 2వ పేజీలో


# అనుమతులు ఇవ్వండి

- ఆర్‌ఆర్‌ఆర్‌కు సాంకేతిక, ఆర్థికపరమైన పర్మిషన్లు కావాలి
- హైదరాబాద్‌శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి
- హైదరాబాద్ -విజయవాడ ఆరు వరుసల విస్తరణ డీపీఆర్ ఆమోదించాలి
- వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులివ్వండి
- జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- 1.63 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలి
- రేడియల్ రోడ్లు, మెట్రో ఫేజ్ 2, మూసీకి నిధులు ఇప్పించాలి
- వరంగల్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్‌ను అమృత్ 2లో చేర్చాలి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతి
- రాష్ట్రానికి కేవీలు కేటాయించండి: ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం వినతి



**హైదరాబాద్, డిసెంబర్ 12:** రాష్ట్రంలోని అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. గురువారం హస్తినలో బిజీబిజీగా గడిపారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రానికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులను మంజూరు చేయాలని కోరారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి గడ్కరీకి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2017లోనే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తుచేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్.హెచ్ 765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటివేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని కేంద్రమంత్రికి సీఎం తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024-బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలని గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్- (ఎన్.హెచ్ 65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి విస్తరణ పనుల పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల - మిగతా 2వ పేజీలో

## ఆర్బీఐ నివేదిక ప్రభుత్వానికి చెంపపెట్టు




- దివాలా తీసిన రాష్ట్రం కాదు, దివ్యమైన రాష్ట్రం
- రాష్ట్ర ఆర్థిక వృద్ధిపై కాంగ్రెస్‌వి అసత్య ప్రచారాలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, డిసెంబర్ 12:** తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదని, దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రమని ఆర్‌బీఐ ఇచ్చిన నివేదిక కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నా రు. గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. అబద్ధాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడుపుతోందన్నారు. ఆర్బీఐ నివేదికతో బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల తెలంగాణ ఆర్థిక వృద్ధిపై.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు చేస్తున్నది దుష్ప్రచారమని తెలిపోయిందన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్బీఐ విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2024 నివేదికలోని గణాంకాలు కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నాయని వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు హరీశ్‌రావు మద్దతు తెలిపారు.

**అసమర్థ ప్రభుత్వం..**

ఎస్సీ హాస్టల్స్‌ను గ్రీన్ ఛానల్‌లో పెట్టాం అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం స్కూల్ , హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించలేని స్థితిలో ఉందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేటలోని ఇంటిగ్రేటేడ్ వసతి గృహాన్ని సందర్శించిన ఆయన విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. మెస్ చార్జీలు రిలీజ్ చేయకపోవడంతో హాస్టల్ వార్డెన్లు అప్పులుచేసి పిల్లలకు అన్నం పెడుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఇప్పటివరకు టవల్స్, షూ ఇవ్వలేదని, 8నెలలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్, వాషింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం ఇటీవల గజ్వేల్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ వెంకటేశ్ కుటుంబ సభ్యులను హరీశ్‌రావు పరామర్శించారు.

# రైతుకు బేడీలా?

## సంగారెడ్డి పోలీసులపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్



- బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్లడంపై ఆగ్రహం
- విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- సంగారెడ్డి జైలులో ఐజీ సత్యనారాయణ విచారణ
- జైలర్ సంజీవరెడ్డిపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్/సంగారెడ్డి, డిసెంబర్ 12:** వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో అరెస్టు అయి జైలులో రిమాండ్‌లో ఉన్న రైతు హీర్యానాయక్‌ను చేతికి బేడీలతో సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతును బేడీలతో తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని మండిపడ్డారు. ఈ ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించబోదని హెచ్చరించారు. రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడంతో తీవ్ర విమర్శలు రావడంతో సీఎం స్పందించి నివేదిక కోరారు.

**సంగారెడ్డి జైలులో ఐజీ విచారణ**

సంగారెడ్డి జైల్లో ఉన్న రిమాండ్ ఖైదీ హీర్యానాయక్‌కు చాతినొప్పి రావడంతో ఆయనను బేడీలతో దవాఖానకు తీసుకెళ్లిన ఘటనపై మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ విచారణ చేశారు. మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ, సంగారెడ్డి ఎస్పీ చెన్నూరు రూపేశ్ గురువారం సంగారెడ్డి సెంట్రల్ జైలుకు వెళ్లారు. దాదాపు నాలుగు గంటలపాటు జైల్లో ఐజీ విచారణ చేశారు. జైల్లో పోలీసులతోపాటు ఖైదీలతో మాట్లాడి వివరాలు సేకరించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలు సిబ్బంది తప్పిదం వల్లే రైతుకు బేడీలు వేసినట్టు విచారణలో వెల్లడైనట్టు తెలిసింది. వికారాబాద్ పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జైలు అధికారులు, జైలు రికార్డులో హీర్యానాయక్ బాలానగర్‌లోని ఓ కేసులో నిందితుడిగా ఉన్నట్టు రికార్డులు రాయడంపై ఆరా తీశారు. జైలు అధికారులు ఉద్దేశపూర్వకంగా చేశారా? పొరాపాటు జరిగిందా? అనే కోణంలో విచారణ చేశారు. గురువారం ఉదయం ఏఊ2 సురేశ్ జైల్లో వ్యవరించిన తీరుతో మరింత అనుమానం పెరిగిందని తెలిసింది. ఎవరితోనో ఫోన్‌లో సురేశ్ మాట్లాడినట్టు తెలిసింది. హీర్యానాయక్‌కు గుండె నొప్పి ఉందని న్యాయ వాదులకు, మీడియాకు సమాచారం ఇస్తే గంటలో బెయిల్ వస్తుందని చెప్పినట్లు సమాచారం. సురేశ్ ఫోన్‌లో ఎవరితో మాట్లాడారని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారంలో సంగారెడ్డి జైలు జైలర్ సంజీవరెడ్డిపై జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా సస్పెన్షన్ వేటు వేశారు.

**బాలానగర్ పీఎస్‌లో అరెస్టయినట్టు లేఖ**

వికారాబాద్‌లో అరెస్టు చేసిన హీర్యానాయక్‌ను జైలు అధికారులు బాలానగర్ పోలీసుస్టేషన్‌లో అరెస్టు చేసినట్లు సర్కార్ ఆసుపత్రికి లేఖ రాసినట్టు తెలిసింది. హీర్యానాయక్ అనారోగ్యంతో ఉన్నారని, వైద్యం చేయాలని సంగారెడ్డి సెంట్రల్ జైలు అధికారులు లేఖ రాశారు. హీర్యానాయక్‌పై వికారాబాద్ జిల్లాలో కేసు నమోదు కాగా, సంగారెడ్డి పోలీసులకు కాకుండా, కేసుకు సంబంధం లేని సైబరాబాద్ పోలీసులకు లేఖ రాయటం - మిగతా 2వ పేజీలో



## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

- ప్రజాపాలనపై 50 శాతానికి పైగా సంతృప్తిగా ఉన్నారు
- గతంలో తెలంగాణ తల్లి విగ్రహం అధికారికంగా లేదు
- పాలనపై దృష్టి పెట్టాం... అందుకే ప్రచారంలో వెనుకబడ్డాం
- ఢిల్లీలో మీడియాతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- 2వ పేజీలో



## 'బయ్యారం' కోసం బీజేపీ ఎంపీలు పోరాడాలి

- ఉక్కు పరిశ్రమపై కిషన్‌రెడ్డి ప్రకటన బాధాకరం
- ఎమ్మెల్సీ కల్వకుంట కవిత తీవ్ర అభ్యంతరం

- 2వ పేజీలో

వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
శుక్రవారం, 13 డిసెంబర్, 2024

# జమిలికి క్యాబినెట్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ(జేపీసీ)కి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. పలు రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ ఈ బిల్లుపై సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం. ఇలా ఉండగా 1951 మధ్య జమిలి ఎన్నికలు జరిగాయని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ గుర్తుచేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చైర్మన్‌గా ఉన్నతస్థాయి కమిటీ దేశంలోని అన్ని వర్గాల నుంచి జమిలి ఎన్నికలపై అభిప్రాయాలు క్రోడీకరించిందని ఆయన చెప్పారు. తరచూ ఎన్నికలు జరగడం దేశాభివృద్ధికి ఆటంకంగా మారిందని, 'ఒకే దేశం ఎన్నిక' మేలు అని ప్రధాని మోదీ పలుమార్లు చెప్పారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తప్పుబట్టారు. ఇది ప్రాంతీయ పార్టీల గొంతును అణచివేసే చర్య అని తృణమూల్, ఆప్ పార్టీలు మండిపడ్డాయి. జమిలి ఎన్నికలు భారత సమాఖ్య వ్యవస్థకు విఘాత మని పేర్కొ న్నాయి. మరోవైపు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీచేశాయి. జమిలి బిల్లు చర్చకు వచ్చే అవకాశం ఉన్నందున డిసెంబర్ 13, 14 తేదీల్లో తప్పనిసరిగా పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాలని ఎంపీలను ఆదేశించాయి.

# రైతుకు బేడీలా?

(మొదటి పేజీ తరువాయి)




వెనుక ఎవరైనా కుట్ర చేశారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్టు తెలిసింది. లగచర్ల కేసులో ఉన్న సురేశ్‌పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు బేడీలు వేసిన ఘటనపై విచారణ చేసి ప్రభుత్వనికి నివేదిక ఇస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# ఆడపిల్లలనే కాపాడలేనోళ్లు రాష్ట్రాన్ని ఎలా రక్షిస్తారు

## మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్




**వికారాబాద్, డిసెంబర్ 12:** తాండూరు ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థినుల ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు వెళ్తున్న మాజీమంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను వికారాబాద్‌లో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు తీరును నిరసిస్తూ మాజీమంత్రులు రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చన్‌గోముల్ పీఎస్‌కు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను నవాబుపేట్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతుందని, ఆడపిల్లలనే కాపాడలేని ప్రభుత్వం.. ఇక రాష్ట్రాన్ని ఎలా కాపాడుతోందని ఎద్దేవా చేశారు. అధికార పార్టీకి చెందిన వారు వసతిగృహంలోకి వెళ్లి అక్కడ అనసవరమైన రాజకీయ ప్రసంగాలు చేస్తే అడ్డుకోని పోలీసులు తాము అక్కడికి పోతే శాంతి భద్రత లకు విఘాతం కలుగుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్నా ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. విద్యార్థునుల తల్లిదండ్రులను సైతం లోపలికి అనుమతించకపోవడం విచారకరమన్నారు. తాము వెళ్లి పరిశీలిస్తే లొసుగులు బయటపడుతాయని ప్రభుత్వం భయపడుతుందని ఆరోపించారు. ఫుడ్ పాయిజన్‌పై ప్రభుత్వం సమీక్షలు చేయకుండా ప్రతిపక్షాలను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందన్నారు.

# అబూజ్‌మడ్ అడవుల్లో పేలిన తూటా

## 12 మంది మావోయిస్టులు మృతి

## గురువారం తెల్లవారున 3 గంటల నుంచి హోరాహోరి కాల్పులు



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 12:** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకుల మోత మోగింది. ఆ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. గురువారం తెల్లవారు 3 గంటల నుంచి సాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. యాంటీనక్సల్ ఆపరేషన్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్, దంతేవాడ, జగదల్‌పూర్, కొండగావ్ జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఈ క్రమంలో దండకారుణ్యంలో కూబింగ్ చేస్తుండగా భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. నెలరోజుల వ్యవధిలోనే సుమారు 60 మంది మావోయిస్టులను పోలీసులు మట్టుబెట్టారు. గత నెల 22న కోంటా పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం విధితమే. ఈనెల 8న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు గాయపడగా, ఒక మావోయిస్టు మృతి చెందాడు. ఈ ఘటనలు మరువక ముందే గురువారం అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

# అనుమతులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)




మధ్యగా వెళుతోందని.. ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగుచోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పర్వత మాల ప్రాజెక్ట్‌లో యాదాద్రి దేవాలయం, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని గడ్కరీని సీఎం కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్లగొండ జిల్లాల్లో ఎన్.హెచ్ -65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్‌పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతుల పత్రం

ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2తోపాటు హైదరాబాద్, వరంగల్‌లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్, సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కిషన్‌రెడ్డిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో రేవంత్ రెడ్డి కలిశారు.

- రాష్ట్రంలో రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల పూర్తికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు మంజూరయ్యేలా సహకరించాలి.
- ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తామని ప్రధాని మోదీ 2022లోనే ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డికి సీఎం గుర్తు చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లు అవుతుందని, ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ, ఉత్తర భాగాల పూర్తికి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయాలి.
- ఓఆర్‌ఆర్ ఆర్‌ఆర్‌ఆర్‌ల అనుసంధానానికి రేడియల్ రోడ్ల నిర్మాణానికి సహకరించాలి.
- 10 గ్రీన్‌ఫీల్డ్ రోడ్లతో పాటు ఓఆర్‌ఆర్ అనుసంధానించే మెట్రో కారిడార్ రేడియల్ రోడ్లకు రూ.45 వేల కోట్లు మంజూరయ్యేలా చూడాలి.
- మెట్రో ఫేజ్ 2లో నిర్మాణానికి రూ.24,269 కోట్లు అవసరం అవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 50: 50 వాటాతో ఈ ప్రాజెక్టును చేప్టటేందుకు సహకరించాలని సీఎం కోరారు.
- సింగరేణి సంస్థ మనుగడ కొనసాగించేందుకు గోదావరి లోయ పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించేలా చూడాలి.
- సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు హైదరాబాద్ అనువుగా ఉందని, నిపుణులైన కార్మికులు, మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పరిగణనలోకి తీసుకొని తెలంగాణను సెమీకండక్టర్ మిషన్‌లో చేర్చాలి. ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల విడుదలలో రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

### మూసీకి రూ.14,100 కోట్లను ఇవ్వండి

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపుతోపాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణంతోపాటు ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా వేశామని కిషన్‌రెడ్డికి సీఎం వివరించారు. నిధుల మంజూరుతో పాటు అనుమతులకు సహకరించాలని కోరారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి నీటిని మూసీకి తరలించేందుకు, గోదావరి నుంచి నగరానికి 15 టీఎంసీలను హైదరాబాద్ తాగు నీరు అవసరాలకు తరలించేందుకు రూ.7,440 కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆ మొత్తం విడుదలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ మేర సీవరేజీ నెట్‌వర్క్ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అమృత్ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలన్నారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.

### కేంద్రీయ విద్యాలయాలు కేటాయించండి: ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం వినతి

తెలంగాణకు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రానికి ఒక్క కేంద్రీయ విద్యాలయం కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. డీమ్డ్ యూనివర్సిటీల ప్రకటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి అని, కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే డీమ్డ్ యూనివర్సిటీలను గుర్తిస్తోందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డీమ్డ్ యూనివర్సిటీ గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌వోసీ తీసుకునేలా చూడాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. సీఎం రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలిసిన వారిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# సిధారెడ్డికి మతిభ్రమించింది

- మీ పార్టీ కోసం ఆర్టిస్టులపై ఆరోపణలా?
- దేశపతికి 50 వేలు ఇస్తే తప్ప సాహిత్య అకాడమి బిల్లు ఇవ్వలే
- ప్రభుత్వం రూ.15 కోట్లు ఇచ్చినట్టు నిరూపించాలని సవాల్
- తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి యంవీ రమణారెడ్డి ఆగ్రహం



**సిద్దిపేట, డిసెంబర్ 12:** కోట్ల రూపాయలు ఉన్నవారి తల్లులకు కిరీటాలు పెడతారేమో కానీ తమలాంటి వారి తల్లులకు కిరీటాలు పెట్టలేమని తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి యంవీ రమణారెడ్డి అన్నారు. కళాకారులుగా తాము తెలంగాణ తల్లిలో తమ తల్లులను చూసుకున్నాం కాని దేవ తా మూర్తులను కాదని స్పష్టంచేశారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రముఖ రచయిత నందిని సిధారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయనతో తనకేమి వ్యక్తిగత విభేదాలు లేవని, ఆయనంటే గౌరవం ఉం దంటూనే విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా వ్యాస్తవ్యునిగా తెలంగాణ ఉద్యమంలో కిలక పాత్ర పోషించానని, తన గురించి సంపూర్ణం గా తెలిసిన నందిని సిధారెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం రూపమిచ్చినందుకు రూ.15 కోట్లు తీసుకున్నట్టు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పు డు 2015లో ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలకు తొలిసారిగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రదర్శించేందుకు శకటాన్ని (బోనాలు) రూపొందిస్తే అక్కడున్న ఆంధ్రా అధికారులు అడ్డుకున్నారని, తానే స్వయం గా డబ్బులు ఖర్చు చేసి కోర్టు ద్వారా అనుమతి తెచ్చాక.. శకటం తయారు చేసే కాంట్రాక్టు ఆంధ్రవాళ్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఆ శకటం రూపొందించిన బిల్లు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఇదే విషయంపై అప్పటి సాహిత్య ఆకాడమీ చైర్మన్ సిధారెడ్డిని కలిశానని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రభు త్వంలో ఉండీ సీఎం కుటుంబంపైనే విమర్శలు చేసిన సిధారెడ్డి.. ఇప్పుడు తాను డబ్బు లు తీసుకుని విగ్రహాన్ని రూపొందించినట్టు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు.

### దేశపతికి రూ.50 వేలు ఇస్తేనే..

సాహిత్య ఆకాడమీలో రావాల్సిన బిల్లు కోసం తిరిగి తిరిగి అలసిపోయాక ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌కు రూ.50వేలు ఇస్తే తనకు రావాల్సిన బిల్లు ఇచ్చారని రమణారెడ్డి గుర్తుచేశారు. సిధారెడ్డి సాహిత్య ఆకాడమీ చైర్మన్ గా ఉన్నప్పుడు నిర్వహించిన ప్రపంచ తెలు గు మహాసభలలో నిధులు దుర్వినియోగం అయినట్టు ఆరోపణలు, వార్తా కథనాలు వ చ్చాయని.. అవన్నీ నిజాలు అని నమ్మాలా? అని అడిగారు. ఇలా డబ్బుల కోసమే పనిచేసిన వారికి కళాకారుల కష్టం కనబడదని, అందుకే అర్థరహితమైన ఆరోపణలు చేశార ని విమర్శించారు. 'మీరు, మీ రాజకీయ పా ర్టీలో పలుకుబడి పొందడం కోసం ప్రభుత్వంపై విమర్శలు చేయండి.. కానీ, కళాకా రులపై ఆరోపణలు చేయడం మీ స్థాయికి తగదు' అని హితవు పలికారు. ప్రభుత్వ ఆలోచనల మేరకు శిల్పులు విగ్రహాలను సిద్ధం చేస్తారనే విషయం తెలిసిన పెద్దమనిషి.. రాజకీయ నాయకులు ఉసిగొల్పితే దు ష్ప్రచారం చేయడం తగదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసిన వారికి వారి తల్లి కనించాలి లేదా సాధారణ స్త్రీలా ఉండా లి.. కానీ, ధనిక, రాచరిక వంశస్తురాలై ఉండకుడదని అన్నారు. అమరుల త్యాగం, ప్రజల భాగస్వామ్యంతో వచ్చిన తెలంగాణకు బ హుజనుల తల్లి కనిపించేలా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరిగిందని స్పష్టంచేశారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహనికి లభిస్తున్న ఆధరణ చూసి ఓర్వలేకనే ఇలా అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శిల్పులను గౌరవించాలి, ప్రోత్సహించాలి కాని ఇలా కించపరిచేలా మాట్లాడవద్దని కోరారు. రాజకీయపరంగా పార్టీలపై, ప్రభుత్వంపై విమర్శలు చేసుకోవాలని.. ఇలా ఆర్టిస్టులను అవమానిస్తే ఆకాశం మీద ఉ మ్మేసినట్టు అవుతుందని ధ్వజమెత్తారు. తన కు ప్రభుత్వం రూ.15 కోట్లు ఇచ్చినట్టు సిధారెడ్డి నిరూపించాలని సవాల్ విసిరిన రమ ణారెడ్డి.. నిరుపించలేకుంటే శిల్పులకు, కళాకారులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణపై ప్రేమతోనే..

ఢిల్లీలో ప్రదర్శనకు తాను బతుకమ్మను రూపొందిస్తే దాని కాంట్రాక్టు బీహారీలకు అమ్ముకున్నారని రమణారెడ్డి గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అయినా తెలంగాణపై ఉన్న ప్రేమతో అప్పటి సీఎం కేసీఆర్ పిలుపుమేరకు అమరవీరుల స్మారకం (అమరజ్యోతి) స్టెయిన్‌లెస్ స్టీల్ నిర్మాణం చేపట్టినట్టు స్పష్టంచేశారు. ప్రపంచంలోనే అతుకులు లేని అమరజ్యోతిని డిజై న్ చేసిన తనకు ఇప్పటికి 40 శాతం బిల్లు పెండింగ్ ఉందని, కాంట్రాక్టర్‌కు మా త్రం 98 శాతం బిల్లు ముట్టిందని ఆరోపించారు. తాను డబ్బుల కోసం పని చేసినట్టు ఎక్కడ కనిపించిందని ప్రశ్నించారు. తెలంగాణ జేఏసీకి లోగో, ఉద్యమానికి పోస్టర్లు, గ్రామజ్యోతి లోగో, సాహిత్య ఆకాడమీకి లోగో ఇలా చాలా చేసినప్పుడు ఎన్ని డబ్బులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# 'బయ్యారం' కోసం బీజేపీ ఎంపీలు పోరాడాలి

**హైదరాబాద్, డిసెంబరు 12:** తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదంటూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ప్రకటన బాధాకరమని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు బీజేపీ ఎంపీలు పోరాడాలని డిమాండ్ చేస్తూ గురువారం ఓ ప్రకటన చేశారు. నాణ్యమైన ముడి ఇనుము లభించదనే సాకుతో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదని చెప్పి కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవడాన్ని కవిత విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ హామీ కాదని విభజన చట్టంలోని అంశమని గుర్తు చేశారు. కాగా, మహిళలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ డిమాండ్‌చేశారు. బతుకమ్మ చీరలు అడిగితే అసలు బతుకమ్మే లేదన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 12:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో రాహుల్ గాంధీని కలవలేదని వెల్లడించారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగాప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని తెలిపారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టంచేశారు. ఎవరు చెరువులను ఆక్రమించినా వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూరుతుందని వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజు లు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు, వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6,400 కోట్లు ఉంటే, ప్రస్తుతం ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వస్తుందన్నారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టిందని, అందుకే ప్రచారంలో వెనుకబడ్డామని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ ఛార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు.

# వహ్వా.. హైదరాబాద్ బిర్యానీ!

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా 12వ స్థానంలో నిలిస్తే, వంటకాల్లో హైదరాబాద్ బిర్యానీ 31వ స్థానంలో నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడ్డ 15,478 వంటకాల్లో హైదరాబాద్ బిర్యానీ స్థానమిది. ప్రపంచ వ్యాప్తంగా 4,77,287కు పైగా ఫుడ్ బ్లాగర్స్‌తో పాటు ఆహారాభిమానులు ఓటు వేసి ఈ వంటకాలను ఎంపిక చేశారని ఆ సంస్థ పేర్కొంది. వరల్డ్ ఫుడ్ అవార్డుల్లో భాగంగా అత్యుత్తమైన 100 ఆహారాలు, క్విజిన్స్, వంటకాలు, ప్రాంతాలు, నగరాలు, రెస్టారెంట్లను ఎంపిక చేసింది. అత్యుత్తమ నగరాల జాబితాలో ముంబై 5వ స్థానంలో నిలవగా, హైదరాబాద్‌కు 50వ స్థానం దక్కింది. అమృత్‌సర్ (43), న్యూఢిల్లీ (45), కోల్‌కతా (71), చెన్నై (75) కూడా జాబితాలో చోటు దక్కించుకున్నాయి. భారత్‌కు వెళ్లిన వారు తప్పనిసరిగా రుచి చూడాల్సిన వంటకాల్లో పంజాబీ వంటకం అమృత్‌సరి కుల్చా తొలి స్థానంలో నిలిస్తే, ఆ తరువాతి స్థానాల్లో బటర్ గార్లిక్ నాన్, ముర్గ్ మఖానీ, హైదరాబాదీ బిర్యానీ నిలిచాయి.

# ఓయూలో అసోసియేషన్ ఆఫ్ ఎక్స్ ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ (ఏఈజీ) స్వర్ణోత్సవ వేడుకలు

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భౌగోళిక అన్వేషణ గణనీయమైన ప్రభావం చూపుతుంది**

**పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ హర్ష్ కె. గుప్తా**



సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భౌగోళిక అన్వేషణ గణనీయమైన ప్రభావం చూపుతుందని కేంద్ర సముద్ర అభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి, ఎన్జీఆర్ఐ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ హర్ష్ కె. గుప్తా అన్నారు. ఆర్థిక వృద్ధిలో కీలకమైన లోహాలు, విలువైన ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అసోసియేషన్ ఆఫ్ ఎక్స్ ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ (ఏఈజీ) స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా 46వ వార్షిక సమ్మేళనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ జియోఫిజిక్స్ విభాగంలో 'జియో ఎక్స్ ప్లోరేషన్ ఫర్ క్రిటికల్ మినరల్స్ అండ్ ప్రీషియస్ మెటల్స్'పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. జియోఫిజిక్స్ విభాగం, సెంటర్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ జియోఫిజిక్స్, ఏఈజీ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ఏఈజీ ఉపాధ్యక్షుడు, జియోఫిజిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ హర్ష్ కె గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సదస్సు నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అప్పుడే ప్రస్తుత పోటీ ప్రపంచంలో విస్తృత ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయని అభిప్రాయపడ్డారు. పరిశోధనలవైపు విద్యార్థులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఇతర వక్తలు మాట్లాడుతూ భౌగోళిక అన్వేషణలో ఓఎన్జీసీ, జీఎస్ఐ, ఎన్జీరిఐ, ఏఎండీ, ఇతర కేంద్రప్రభుత్వ సంస్థలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కరుణాసాగర్, ఓఎన్జీసీ బేసిన్ మేనేజర్ కరవణ్ణన్, జీఎస్ఐ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రామమూర్తి, ఏఈజీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి డాక్టర్ బి. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి బాబు, కోశాధికారి జవహర్, సహాయ కార్యదర్శులు అల్లిపీర, డాక్టర్ ఎంఎన్ వారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీసీ రోడ్ల పనులకు రూ. 3 కోట్ల 12 లక్షల నిర్మాణ వ్యయంతో శంకుస్థాపన

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, డిసెంబర్12(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ లో శుక్రవారం అభివృద్ధికి బాటలు వేస్తూ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డ, మరియు జీహెచ్ఎంసి అధికారులతో కలిసి రూ. 3 కోట్ల 12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణము పనులకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి, పాపిరెడ్డి నగర్, కొండాపూర్, శేరిలింగంపల్లి తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే గాంధీ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గాంధీ పిలుపునిచ్చారు.

## కళాకారుల నజరానాపై హర్షం

**తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక**



సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ కవులు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం 300 గజాల ఇంటి స్థలంతో పాటు కోటి రూపాయల నజరానను ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపింది. గురువారం ఆకాంక్షల వేదిక రాష్ట్ర కార్యాలయం నుండి చైర్మన్ గోధుమల కుమార్ స్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఉద్యమకారులతో రాష్ట్రం సాధించి గద్దెనెక్కిన కేసీఆర్ ఉద్యమకారుల జీవితాలతో ఆడుకుంటూ నియంత పాలన కొనసాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల ఓటు ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన తెచ్చుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఉద్యమకారులను గుర్తించుటకు ఉద్యమ కమిటీని ఏర్పాటు, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పోస్టులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.




## సికింద్రాబాద్ రైల్వే సంచాలన్ భవన్లో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభం

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లి. (విజయ తెలంగాణ డెయిరీ) రాష్ట్రం లో పాల ఉత్పత్తుల అమ్మకాలు పెంచడానికి నూతనంగా పార్లర్ లను ఏర్పాటు చేస్తుంది. తద్వారా నిరుద్యోగులకు ఉపాది అవకాశం కలుగుతుంది. దీనిలో భాగంగా సికింద్రాబాద్లోని సౌత్ సెంట్రల్ రైల్వే సంచాలన్ భవన్లో విజయ డెయిరీ పార్లర్ను ప్రారంభించింది. ఈ సందర్భంగా తెలంగాణ విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా భారతీయ రైల్వేలతో కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాన్ని గుర్తుచేశారు. విజయ డెయిరీ పార్లర్లు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, కాజీపేట, వరంగల్ వంటి ప్రధాన రైల్వే స్టేషన్లలో విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో చెర్లపల్లి రైల్వే స్టేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రదేశాల్లో సేవలను విస్తరించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వివరించారు. నూతనంగా మరిన్ని డెయిరీ పార్లర్ల ఏర్పాటుకు రైల్వే అధికారుల మద్దతు కోరారు. విజయ తెలంగాణ డెయిరీ నాణ్యమైన పోషకవంతమైన పాల ఉత్పత్తులను సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా, ఐ ఆర్ సి టి సి ద్వారా రైల్వే ప్యాంట్రీ కార్లలో, రైళ్లలో విజయ డెయిరీ ఉత్పత్తులను వినియోగించడానికి రైల్వే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలిని జైన్, డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేశ్ కుమార్ జైన్ లు, సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీవరేజ్ పనుల్ని పరిశీలించిన కార్పొరేటర్

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ రోడ్ నెంబర్ 6 లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజి లైన్ పనులను కార్పొరేటర్ కంది శైలజ గురువారం పరిశీలించారు. రూ.7 లక్షల నిధులతో నిర్మిస్తున్న కొత్త సీవరేజీ లైన్ తో స్థానికుల ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. పనులు నాణ్యతగా, తొందరగా చేయాలని ఆమె సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సతీమణి జ్ఞాపకార్థం 20 లక్షలతో 2 తరగతి గదులు నిర్మాణం



సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నల్లగుట్ట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కంటోన్మెంట్ చెందిన కే.నందకుమార్ ముందుకు వచ్చారు. ఈ మేరకు తన సతీమణి (పూర్వ విద్యార్థి) స్వర్ణలత జ్ఞాపకార్థం రూ.20 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణానికి గురువారం పాఠశాల ఆవరణలో వేదపండితుల మంత్రోశ్చరణాల మధ్య భూమిపూజ నిర్వహించారు. కే. స్వర్ణలత 1970 సంవత్సరంలో ఇదే పాఠశాలలో పదవతరగతి చదివారని, ఆ తర్వాత డిగ్రీ, పీజీ చేశారని పాఠశాల టీచర్లు గుర్తు చేశారు. టీచర్ గా పనిచేసిన స్వర్ణలత ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని స్మరించుకున్నారు. ఇలాంటి విద్యా వేత్తలు,పరోపకారులు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు. స్వర్ణలత పేరున ఆమె చదువుకున్న పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించడానికి ముందుకు వచ్చిన ఆమె భర్త కే.నందకుమార్ సేవా భావం ఆదర్శనీయమని అభినందించారు. హెడ్మాస్టర్ స్వరూప, ఇంచార్జీ కృష్ణమూర్తి, టీచర్లు ఉదయ్ కుమారి జ్యోతి పద్మప్రియ ప్రమోద్ దామోదర్ లక్ష్మి కుమారి గీతాంజలి అరుణకుమారి, సైదులు, మంజుశ్రీ, విజయ భాస్కర్, దీప, సతీష్, చంద్రిక, నవ్య, సిబ్బంది, బ్రహ్మశ్రీ జ్యోతిష్య వాస్తు శాస్త్ర పండితులు హేమంత్ శర్మ పాల్గొన్నారు.




## రహేమాత్ నగర్ కోర్పేట్రర్ సి ఎన్ రెడ్డి ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలు...

జూబ్లీహిల్స్ 11 డిసెంబర్( వాయిస్ టుడే ): రహమత్ నగర్ డివిజన్ లో కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.కార్యక్రమంలో పాల్గొన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇతర ముఖ్య నేతలు.. మంత్రి పొన్నం ప్రభాకర్ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్న సీఎన్ రెడ్డికి అభినందనలు సర్వేజనా సుఖినోభవంతు సకల జనులు బాగుండాలి లోక కళ్యాణం కోసం ఏసు ప్రభువు అందరి పై ఆశీర్వాదం ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా చాలా పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ క్రిస్మస్ తెలంగాణ ప్రభుత్వం మీ అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుస్తుంది..క్రిస్మస్ సోదరులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ప్రభుత్వం మీ పట్ల సానుకూలంగా ఉంటుందన్నారు.ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక కార్యక్రమాలు చేపట్టాం.. అని తెలంగాణ అక్క చెల్లెలు అంతా ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిప్యారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు..ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 55 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు..ఈ ప్రభుత్వం మరిన్ని మంచి పనులు చేసే విధంగా మీ దీవెనలు ఉండాలని పాస్టర్లను కోరుతున్న.. సి ఎన్ రెడ్డి కార్పొరేటర్ మాట్లాడుతూ , 80 చర్చిల మత పెద్దల నడుమ బుధవారం రాత్రి క్రిస్మస్ సంబురాలు ఘనంగా జరిగాయి అని సెమి క్రిస్మస్ కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంచార్జి పున్నం ప్రభాకర్ ను పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వదిస్తున్న క్రైస్తవ మత పెద్దలు.. ప్రవీణ్ కుమార్ సిస్టర్ సరణం .. క్రిస్మస్ గురించి ప్రసంగించారు.. ఈ కార్యమానికి వచ్చిన వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిప్యార్...ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఖైర్ తబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. నవీన్ యాదవ్.. అసద్ ఉద్దీన్.జూబ్లీహిల్స్ యూత్ లీడర్ ఖలేదు. క్రిస్టియన్ పాస్టర్.కృపాసన్నిధి.పాస్టర్ స్వామి దాస్. పాస్టర్ సత్యనందం. పాస్టర్ శ్రీనివాస్. పాస్టర్ ప్రభాకర్. పాస్టర్ చిన్న రావు తదితరులు పాల్గున్నారు.



## గ్రాడ్యుయేషన్ సెర్మని వేడుకలు

జూబ్లీహిల్స్ డిసెంబర్ 12 (వాయిస్ టుడే) : బోరబండ డివిజన్ సాయిబాబా లో బుధవారం జరిగే ఒలీవల ఇంటర్నేష నల్ బైబిల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ సెర్మని వేడుకలు విజయవంతం చేసినందుకు మందిరం నిర్వాహకులు రెవరెండ్ పి.. మోజెస్, దీవెనకుమారిలకు కృత్ఞతలు తెలిప్యారు... ఈ వేడుకల్లో ప్రముఖ దైవ సందేశకులు రెవరెండ్ డా. ప్రశాంత్ బెంజిమన్ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

చేరేమోనీకి ఆత్మీయ అతిథులు పాస్టర్లు మరియు బ్రదర్స్కి విచ్చేసిన వై.వి. ప్రేమ్ సాగర్.బిషప్, ఎం. సామేల్.రెవ. యం. రత్నాకర్ . డి. నెహమ్యారాజ్.. ఏసుదాస్ .. బిషప్, మాధాపూర్ సాంసన్ .పురుషోత్తం దాస్ లంక .వదని లూక్.. మందడి ప్రభుదాస్ ..కాన్నెపోగు రవికుమార్.వాక్యోపదేశకులు. ప్రశాంత్ బెంజమన్..డి. సురేష్ బాబు.. అతిథులు, అధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేసినందున వారికీ కృతజ్ఞతలు తెలిపారు.



## చిరునవ్వు ఫౌండేషన్ స్వచ్చంద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం: బండి రమేష్, జివిఆర్

కూకట్పల్లి, బీడిసెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ లో చిరు నీలం, ఆశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరునవ్వు ఫౌండేషన్ ఆవిర్భావ కార్యక్రమానికి హాజరై సంస్థ లోగోను కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో కొంత సేవా కార్యక్రమలకు తమవంతు సహాయం అందించాలనే గొప్ప సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనియమని మచిరు నీలంను ఆదర్శంగా తీసుకొని యువకులు స్వచ్చంద సేవా కార్యక్రమాలలో పాల్గొలని పిలుపునిచ్చి, సంస్థ నిర్వాకులను అభినందించాదు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయమందించే చేతులు మిన్న అనే నానుడిని చిరునవ్వు ఫౌండేషన్ సంస్థ నిర్వాకులు నిజం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి,తూము సంతోష్, గాదె శివ చౌదరి, తెలంగాణ ఆజాద్ ఫోర్స్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ చిరునవ్వు ఫౌండేషన్ చైర్మన్ ఆశా పాల్గొన్నారు.



## పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): పనుల లో నాణ్యత ప్రమాణాలు పాటించాలనీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అధికారులకి కాంట్రాక్టర్ల కి సూచించారు. వేంకటేశ్వర నగర్ లో జరుగుతున్న సీసీ రోడ్ పనులను నాయకులతో కలిసి శుక్రవారం రోజు పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పనులను 14 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు బి అర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి, ఏ ఈ కౌశిక్, బి అర్ ఎస్ నాయకులు యాదగిరి, గౌతమ్,శంకర్ మహిళ నాయకులు లక్ష్మి,లలిత,అర్చన, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ అవార్డు గ్రహీత ఎల్లంపల్లికి సన్మానం

హైదరాబాద్ : డిసెంబర్ 12(వాయిస్ టుడే) ప్రముఖ జర్నలిస్ట్ ఎల్లంపల్లి నరసింహులు కు "ద అమెరికన్ యూనివర్సిటీ యుఎస్ఎ " డిసెంబర్ 1న ముంబైలోని సోఫియా బాబా ఆడిటోరియంలో నిర్వహించిన కాన్వకేషన్ లో భాగంగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక సిఎండి కే శ్రావణ్ కుమార్ గురువారం పత్రిక ప్రధాన కార్యాలయంలో ఎల్లంపల్లి నరసింహను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మిత్రుడు నరసింహులు గత 12 సంవత్సరాలుగా మీడియా రంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా" ద అమెరికన్ యూనివర్సిటీ యు.ఎస్.ఎ " గుర్తించి డాక్టరేట్ పట్టాను అందజేయడం ఎంతో సంతోషమన్నారు. మున్ముందు ఇలాంటి అవార్డులు , ఎన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## సొమ్ముపై కన్నేసి.. ఆపై హత్యచేసి..!

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ం**
**మండల శివారు కొత్తకొత్తూరులో వృద్ధ దంపతుల హత్య**

**నిందితులను మీడియా ముందు ఈ రోజు ప్రవేశపెట్టే అవకాశం**

**అదో దండుపాళ్యం తరహా ముఠా.. ఆస్తిపాస్తులు కలిగిన వృద్ధులే వారి లక్ష్యం.. ఆసుపత్రుల్లో పరిచయం చేసుకుంటారు.**



ఫోన్ నంబర్ సేకరించి ఇంట్లో అద్దెకు దిగుతామంటూ మాటలు కలుపుతారు. వృద్ధుల ఇళ్ల పరిసరాలను ఒకట్రెండుసార్లు పరిశీలిస్తారు. అనువైన సమయంలో వృద్ధులను మట్టుబెట్టి బంగారం, సొమ్ము కాజేస్తారు. సరిగ్గా ఇదే మాదిరిగా నవంబర్ 27న నేలకొండపల్లి మండల శివారు కొత్తకొత్తూరులో వృద్ధ దంపతుల హత్య జరిగినట్లు సమాచారం. ఓ నిందితుడి ఫోన్‌కాల్ ఆధారంగా శోధించిన పోలీసులు.. పక్షం రోజులకు ఈకేసులో పురోగతి సాధించినట్లు తెలిసింది. వృద్ధ దంపతులను బంగారం, డబ్బు కోసమే హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. జగ్గయ్యపేటకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన ఓ నిందితుడితోపాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

### నమ్మించి.. చంపేసి..

కొత్తకొత్తూరులో 15 రోజుల క్రితం వృద్ధ దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి తమ సొంతింట్లో దారుణహత్యకు గురయ్యారు. హత్యకు సంబంధించి ఆనవాళ్లు లభించకుండా నిందితులు పక్కాపథకం ప్రకారం వ్యవహరించటంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది. మూడు నెలల క్రితం వృద్ధ దంపతులు అనారోగ్యం బారినపడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో వారిని దొంగల ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఫోన్ నంబర్ తీసుకున్నారు. కొత్తకొత్తూరులోని దంపతుల భవన సముదాయంలో అద్దెకు ఇళ్లు ఉన్నాయని తెలుసుకుని ఇద్దరు మహిళలు తరచూ అక్కడికి వెళ్లేవారు. మహిళలకు దంపతులు పలుమార్లు తమ ఇంట్లోనే భోజనం పెట్టడంతో వీరంతా కలిసిపోయారు. అతి త్వరలోనే ఇంట్లో అద్దెకు దిగుతామని వృద్ధులను నమ్మించారు. ఇందులో భాగంగానే నవంబర్ 27న రాత్రి నలుగురు వచ్చి దంపతులను మట్టుబెట్టారు.

### సవాల్‌గా మారిన కేసు దర్యాప్తు

ఈ కేసును ఛేదించేందుకు సీపీ సునీల్‌దత్ ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాల్‌డేటా, సీసీ కెమెరాల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించారు. సుమారు పది రోజుల పాటు ఎలాంటి ఆధారాలు లభించలేదు. నలుగురిలో ఓ నిందితుడు చివరగా వెంకటరమణకు ఫోన్ చేసిన నంబర్ ఆధారంగా కేసు దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు. నిందితుడు తన ఫోన్‌తో పాటు మిగిలిన ముగ్గురి ఫోన్లను ఒక్కొక్కటి ఒక్కోచోట పడేయటంతో కాల్‌డేటా, జీపీఆర్ఎస్‌తో మరికొన్ని ఆధారాలు సేకరించారు. మూడు ఫోన్లలో ఓ ఫోన్ నంబర్ జగ్గయ్యపేట వాసి పేరిట నమోదవటంతో పూర్తి వివరాలు రాబట్టారు. పోలీసుశాఖలో అతడిపై కేసుల వివరాలు సేకరించారు. సదరు వ్యక్తిపై 2012లో హత్య కేసు నమోదైందని తెలుసుకోవటంతో తమదైన శైలిలో దర్యాప్తు సాగించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

# కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**మునిసిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ): ఖమ్మం నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు.

నగరంలో విద్యుత్ కనెక్షన్ల సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారు లకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు.

ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటిసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యుల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు.

ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా అందించే ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థల వివరాలు అందించాలని అన్నారు. వర్షా కాలం వచ్చే లోపు నగరంలో వరదల నియంత్రణకు చేపట్టాల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని మంత్రి ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని అన్నారు. గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాధక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు.

రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ కు క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.

ప్రతి డివిజన్ అధికారి పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త వేర్వేరుగా వచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేస్తున్నామని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించి, పారిశుధ్య ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేస్తున్నామని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో జ్యూస్ షాపులు, హొటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్, మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేసి, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెడ్తున్నామని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక తయారు చేశామని, ప్రతి డివిజన్ సంబంధించిన వాటర్ మ్యాన్, లైన్ మ్యాన్, పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు సంబంధిత ప్రజలకు తెలిసే విధంగా గోడలపై రాశామని, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించామని, పారిశుధ్య వాహనాల్లో జిపిఎస్ ఏర్పాటు చేసి ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కంట్రోల్ రూమ్ శుక్రవారం నుంచి ప్రారంభిస్తామని, పారిశుద్ధ్య కార్మికులకు షూస్, మొదలగు సేఫ్టీ మేటిరియల్ సరఫరా చేశామని, పోస్టాఫీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య సిబ్బంది జీవిత బీమా కల్పనకు చర్యలు చేపట్టామని, పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య సమస్యల నిమిత్తం 5 లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేశామని అన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి రోజూ 15 నుంచి 20 ఆపరేషన్లు చేస్తున్నామని, కోతులు, పందుల సమస్య పరిష్కారం కోసం సంబంధిత ప్రైవేట్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరుగుతున్నా యని, సమస్య ఉన్న వీధిలైట్ల రిప్లేస్మెంట్ కు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ కార్పోరేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యేరుగట్ల రైతుల పక్షాన జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎంపీ నామ లేఖ

**ధాన్యం కొనుగులు చేస్తామని తెలిపిన అదనపు కలెక్టర్**

ఖమ్మం , డిసెంబర్ 12 ( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం యేరుగట్ల గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్‌కు డిసెంబర్,9 సోమవారం నాడు లేఖ రాశారు. ధాన్యం కొనుగోలు విషయం లో గత మూడు వారాలుగా రైతులు అధికారులను సంప్రదించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదని లేఖలో తెలిపారు. గతంలో గ్రామంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండగా, ఈ సంవత్సరం ఐకేపీ ఆధ్వర్యంలో కొత్త ప్రదేశంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఆర్థిక భారంగా మారిందని వివరించారు. ధాన్యాన్ని తరలించడానికి రూ. 2 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇది రైతులపై ఆర్థిక భారం పడుతుందని రైతులు తెలియజేసారని నామ తెలిపారు. జిల్లాలో ఇతర ప్రాంతాల్లో రైతుల నిల్వ వద్ద నుంచే ధాన్యం కొనుగోలు జరుగుతుండగా, యేరుగట్ల రైతులకు మాత్రమే కొత్త విధానం అమలు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ఇటీవల తుఫాను ప్రభావంతో చిరుజల్లులు పడటం వలన ధాన్యం తడిచి పాడైపోయే అవకాశం ఉందని మాజీ ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు నష్టం కలగకుండా యేరుగట్ల గ్రామంలోనే ధాన్యం నిల్వ ఉన్న ప్రదేశం వద్ద నుంచే కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా వారి సంక్షేమం దృష్టి లో పెట్టుకొని వెంటనే తగు చర్యలను తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. మాజీ ఎంపీ నామ రాసిన లేఖకు స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి (రెవిన్యూ) రైతుల నుండి ధాన్యం కొనుగులు చేస్తామని తెలిపారు. ఒక సామాన్య రైతు కుటుంబం లో జన్మించిన నామ నాగేశ్వరరావు రైతన్నకు కష్టం వచ్చింది అనగానే వెంటనే స్పందించారు. ఓడిన, గెలిచిన ఎప్పుడు ప్రజల పక్షాన వుండే నాయకుడు నామ నాగేశ్వరరావు అని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రి తుమ్మలకు వినతి



ఖమ్మం, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు అంగన్‌వాడీ, ఆశ,మున్సిపల్, కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐ ఎన్ టి యు సి అధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పార్లమెంటు అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు మరియు సంక్షేమ బోర్డు ఆటోనగర్ లు ఏర్పాటు చేసి ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని ,అదే విధంగా రాష్ట్రంలో అంగనవాడీ, ఆశ, మున్సిపల్, కాంట్రాక్ట్ రంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మానిఫెస్టో పొందుపరిచారని సంవత్సరం పూర్తి అయిన ఇంతవరకు వాటి విధివిధానాలు రూపొందించలేదని కావున తక్షణమే కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా కోశాధికారి లోటస్ బాబా నగర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్ రూరల్ మండల అధ్యక్షులు మధుగౌడ్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యం వెంకట్ నాయుడు ,రాజు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్

**త్వరలోనే మహిళలకు ఎలక్ట్రానిక్ ఆటోలు**

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ) తెలంగాణలోని మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ రెడ్డి సర్కార్. మహి ళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులువేస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తుంది. మహిళలు తమ కాళ్లమీద తాము నిలబడేం దుకు ఎంతైన ఖర్చు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మహిళల కోసం మరో సరికొత్త స్కీమును ప్రారంభించేందుకు రెడీ అయ్యారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల నూతన పాలసీని తీసుకువచ్చిన రాష్ట్రప్రభుత్వం..మరో అంశంపై ఫోకస్ పెట్టింది. ఓ వైపు కాలుష్యాన్ని నియంత్రించే ఈవీల వాడకాన్ని ప్రోత్సహిస్తూ నే..మహిళల ఆర్థిక స్వావ లంబనకు సహక రించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావి స్తోంది. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ ఆటోలను కొను గోలు చేసి డ్రైవింగ్ చేసే మహిళలకు ఆర్థిక సహకా రాన్ని అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మహిళల కోసం కొత్త స్కీము రూపకల్పనపై మరింత ఫోకస్ పెట్టింది. ఈ మేరకు మహిళలకు ఆటో డ్రైవింగ్ నేర్పించే ఓ సంస్థ ఆశాఖ ఉన్నతాధికారులను ఈమధ్యే కలిసింది. కాగా ఆటోల కొనుగోలుకు అయ్యే ఖర్చులో సగం ప్రభుత్వమే భరించనుంది. ఈ మేరకు సర్కార్ పరిశీలి స్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ విషయం సీఎం రేవంత్ దగ్గరకు వెళ్లగా సానుకూ లంగా స్పందించారని సమాచారం. సాధార ణంగానే ఆటో డ్రైవింగ్ కొంత కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ రంగంలో మహిళా డ్రైవర్లు అరుదు. అయితే ప్రపంచవ్యాప్తంగా కొంతకాలంగా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి పెరుగుతోంది. మన రాష్ట్రంలో జహీరా బాద్ లో ఎలక్ట్రిక్ ఆటోల ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. డీజిల్, సీఎన్జీతో నడిచే ఆటోలతో పోల్చితే ఎలక్ట్రిక్ ఆటోలను నడపడం చాలా తేలిక అని అంటున్నారు నిపుణులు. దీంతో ఆ కంపెనీ ఇప్పటికే కొంతమంది మహిళలకు కూకట్ పల్లిలో డ్రైవింగ్ నేర్పిస్తోంది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఈ పథకం ప్రారంభించేందుకు స్త్రీ, సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# మెట్‌పల్లి ప్రిన్సిపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ అవార్డు



జగిత్యాల జిల్లా బుధవారం మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ 2024 అవార్డును డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 1931 2024. 93 జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి ఆర్ ఎస్ రాజు అందజేశారు. దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి విద్యారంగంలో విశిష్ఠ సేవలను అందించినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.విద్యా రంగంలో ఆయన అందించిన సేవలకుగాను ప్రజాప్రతినిధులుగా న్యాయవాదులుగా ఉపాధ్యాయులుగా రెవెన్యూ అధికారులుగా పోలీసు అధికారులుగా ఎక్సైజ్ అధికారులుగా ఆర్థిక శాఖ అధికారులుగా గుర్తింపు పొందారని,అందుకోసం మెట్ పల్లి ప్రిన్సిపాల్ ను ఎంపిక చేశామని ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ రాజు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్యను ఘనంగా శాలువాతో సన్మానం చేయడంతో పాటు ఒక మెమోంటో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు సామాజిక రంగాలలో అనేక మంది వ్యక్తులు ఉన్నారని,వారిని ఎంపిక చేసి అలాంటి ఉత్తమ అవార్డులను అందించాలని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ 2024 అవార్డు గ్రహీత డాక్టర్ కే వేంకయ్య ఫౌండేషన్ నిర్వాహకులకు సూచించారు. ఈ అవార్డును అందుకోవడం వల్ల తనకు మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. అవార్డును ప్రదానం చేసినందుకు ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ వి ఆర్ ఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిగ్రీ కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ సర్పంచ్ ప్రతాప్ సింగ్ నాయకులు మంచి కట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

తొర్రూరు, డిసెంబర్ 12 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులో గురువారం చలో హైదరాబాద్ సన్నాక సమావేశం టీ యు సి ఐ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. సంవత్సరకాలంగా ప్రజా పరిపాలన సాగించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల మొదటి తారీకున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభా దృష్టిలో పెట్టుకొని అదనపు సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రవి డిమాండ్ చేశారు. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు డిమాండ్లను వినతిపత్ర రూపంలో తెలియజేశామని డిసెంబర్ 17 తర్వాత ప్రభుత్వం స్పందించకపోతే కార్మిక వర్గం కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకులి ప్రసంగిస్తూ మహబూబాబాద్ జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఈ ధర్నా కు కావాలని కోరారు. మండల అధ్యక్షుడు గుండాల సోమనసయ్య అధ్యక్షత వహించగా మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర బోయిన సహాయ కార్యదర్శి బుచ్చి లింగం,సహాయ కార్యదర్శి తండా లింగమూర్తి,కోశాధికారి బందు రాము, వెంకన్న తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన తీగల గుట్టపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

కరీంనగర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే)కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. తీగల గుట్టపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి బోర్ వాటర్ లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుండడంతో స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించినా మంత్రి బండి సంజయ్ అధికారులతో మాట్లాడి బోర్ మంజూరు చేయించారు.

## టీయూడబ్ల్యూజే నూతన కమిటీ బాధ్యులకు అభినందనలు తెలియజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే)తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ బాధ్యులందరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యూ జే (ఐజేయు ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ , కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్ , ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు , నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం రోజున విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా పెద్ది వెంకటనారాయణ జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి, వాయిస్ టుడే డిసెంబర్ 12 : రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పెద్ది వెంకటనారాయణ 77వ జన్మదిన వేడుకలు హనుమకొండ జిల్లా భీమదేరవపల్లి మండలం ముల్కనూరు అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోల్గురి రాజు, ఆది రవీందర్, మాడుగుల ఎర్రా, మాడుగుల వీరస్వామి, మీసా మహేష్, గజ్జల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దాచారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఇల్లంతకుంట :ఇల్లంతకుంట మండలం లోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా అధ్యక్షులు అమరేందర్ గౌడ్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బాల గౌడ్ కోశాధికారి మహేష్ గౌడ్,సభ్యులు ముత్తయ్య గౌడ్ నాగరాజు గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి శ్రీనివాస్, దావీద్ సురేష్, ఆనంద్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కోదండ రాముని ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

### మెట్ పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండ రామాలయం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్....

ఎంతో చరిత్ర కలిగిన శ్రీ కోదండ రాముని ఆలయాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు... ఈరోజు ఆలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా పురోహితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన కమిటీతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆలయం అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు పాల్పడకుండా నిస్పాక్షితంగా సమిష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూరు ,డిసెంబర్ 12 వాయిస్ టుడే : స్థానిక మున్సిపల్ కేంద్రం వెలికట్టే రామఉపేంద్ర గార్డెన్లో గురువారం జరిగిన వివాహ వేడుకలలో నూతన వధూవరులైన సౌజన్య, యశ్వంత్ కుమార్ ను దంపతులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు నడిపేది అశోకు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ ట్రెజరీ శ్రీరామ్ నవీన్, కమిటీ మెంబర్ గొల్లపెల్లి మహేష్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గార వీరస్వామి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయిలోని చందరంగ పోటీలో రజత పతకం సాధించిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థి



కరీంనగర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే) ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని విశ్వఖ్యాతిని పొందవచ్చని, గ్రహణశక్తి సామాజిక పరస్పర చర్యను మెరుగు పరుస్తుంది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్ 17 చదరంగ పోటీల్లో రజత పతకం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీత్ను అల్ఫోర్స్ ఛైర్మన్ డా౹౹ వి.నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే క్రీడల్లో రానిస్తున్నా విద్యార్థి యొక్క తల్లితండ్రులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిల్లో పాల్గోనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతస్తున్నామని చెప్పారు.

## తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం షూటింగ్‌ను ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ.

కరీంనగర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే)తిమ్మాపూర్ గ్రామంలో లో కట్ట కింది పొలం కౌలుకిస్తే అనే షార్ట్ ఫిలిం షూటింగ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ ఛానల్ లో దూలం తిరుపతి గౌడ్ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలింను తెరకెక్కిస్తున్నారు. ఇట్టి లఘు చిత్రం షూటింగ్లో యాక్టర్స్ దూలం తిరుపతి గౌడ్, క్రిటిక శ్రీ కోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్ హరీష్ ,కెమెరామెన్ సంతోష్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**ఈనెల 18 న ఆటో లకు పిసీ నంబరింగ్ వేయించుకోవాలి**

**ట్రాఫిక్ ఎస్సై బండి మోహన్**

మిర్యాలగూడ డిసెంబర్ 12 (వాయిస్ టుడే ): వాహన రాకపోకలకు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా,ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా రోడ్డు నిబంధనలను పాటిస్తూ ఆటోలను నడుపుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ సూచించారు. గురువారం మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబందనలుపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈనెల 18 నుండి లోకల్ ఆటోలకు పిసి నెంబర్ ఇన్ ఇవ్వడం జరుగుతుందని దీనికి సంబంధించి ఆధార్ లైసెన్స్ ఆర్ సి సభ్యతత్వం రషీద్ తీసుకొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు ఆటో డ్రైవర్లు తమ ఆటోల వల్ల ఇతరులకు ఆటంకాలు,



ఇబ్బందులకు గురికాకుండా తమ వాహనాలను నడుపుకోవాలని సూచించారు. ఆటోలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నవారు తమ సూచనలు హెచ్చరికలు పేడచెవిన పెడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డుపై ఉన్న మార్కులోపు వాహనాలను, ద్విచక్రవాహనాలను ఆపుకునేలా వాహనదారులకు సూచించారు.లేనిపక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. మొదటిసారిగా హెచ్చరిస్తామని అటు తరువాత మార్పురాని పక్షంలో చర్యలు తప్పవన్నారు. కొందరు ఆటోడ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారు పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. సీరియల్ వారీగా ఆటోలను ఆపుకుని, ఆర్టీసీ బస్సులకు ఆటంకాలు కల్పించకుండా ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లాలన్నారు. ఇష్టారాజ్యంగా కూడలిలో ఎక్కడబడితే అక్కడ ఆటోలలో ప్రయాణీకులను ఎక్కించుకొని ట్రాఫిక్కుకు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకుని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ప్రతి ఒక్క ఆటోడ్రైవర్ డ్రెస్ కోడ్ వేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటో యూనియన్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యులు డిఎస్పి రాములుకి సన్మానం

మెట్పల్లి పట్టణానికి డిఎస్పిగా రాములు రావడంతో మెట్పల్లి పట్టణంలోని ఎస్సీ ఎస్టీ కోరుట్ల నియోజకవర్గం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేయడం చేయడం జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని డిఎస్పి రాములు కి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ అధ్యక్షులు బర్ల సాయన్న, బాల్కశంకర్, బడే లక్ష్మణ్, మేకలహన్మండ్లు, గోరుమంతుల ప్రవీణ్,గోరుమంతుల సురేందర్, నర్స గౌడ్,శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలన

కమిషనర్ మాట్లాడుతూ.. మూడవ నాలుగవ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించడం జరిగిందని ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తు ఆధారంగా మున్సిపల్ సిబ్బంది. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పగడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత ఉన్నవారికి నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా సీఈఓ సోమిడి శివ వార్డ్ ఆఫీసర్స్ గంగాధర్ నవీన్ ప్రగతి ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో గల రిజిస్టర్ ఆఫీస్ నందు మాల సంఘం తెలంగాణ సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 12: ఈ సందర్బంగా మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణా వ్యాప్తంగా ప్రతి జిల్లాలో, మండలం, గ్రామంలో మాల సంఘం ఏర్పాటుచేయడం, మాలల హక్కుల కోసం, మాలలు చైతన్య చేయడం, రాజూ అట్రాసిటీ కేసులపై పోరాటం చేయడం, బాల్యవివాహాలు నిర్మూలించడం తదితర అంశాలపై మాల సంఘం పనిచేస్తుందని, మాలలకు ప్రత్యేకంగా సంఘం లేకపోవడం వల్లనే చైతన్యం లేక వెనకబడ్డారని, ఇప్పటినుండైనా మాలల అందరు ఒక్కతాటిపైకి వచ్చి మాలల కోసం పోరాటం చేసే విధంగా కృషిచేయాలనీ అన్నారు.

## భరతనాట్య కళలో అబ్బురపరుస్తున్నా చిన్నారి కోట సాయి మనోజ్ఞ



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణానికి చెందిన కుమారి కోట.సాయి మనోజ్ఞ సంప్రదాయ భరతనాట్య కళలో అబ్బురపరుస్తు చిన్న వయసు నుంచే నేర్చుకున్న విద్యను ప్రదర్శిస్తూ అందరి ప్రశంసలను అందుకున్నారు.2021 నుంచి కుమారి సాయి మనోజ్ఞ బెల్లంపల్లి లో నాట్య గురువు పేరాల అర్చన జయప్రకాష్ వద్ద కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రదర్శనలు చేసి అవార్డులు, సర్టిఫికేట్స్ పొందారు. ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రదర్శన చేసి ధ్రువీకరణ పత్రం, మెడల్, షీల్డ్ పొందారు. తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో నంది అవార్డు అందుకున్నారు. శ్రీ కళవేదిక వారు నిర్వహించిన గిన్నీస్ రికార్డు 24 గంటలు నాన్ స్టాప్ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికేట్ పొందారు.చదువుతో పాటు నృత్య కళలో రాణిస్తున్న ఈ చిన్నారి కాసిపేట మోడల్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తుంది. చదువులోనూ వారి క్లాసుల్లో ఉత్తమ స్థానంలో నిలుస్తూ ఆయా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంటూ మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు.

## నూజివీడులో మందకృష్ణ మాదిగ బహిరంగ సభను జయప్రదం చెయ్యాలి

### ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపు

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా నూజివీడులో శుక్రవారం జరగను ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ విజ్ఞప్తి చేశారు. జంగారెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల నాయకులు తుట్టి ఈశ్వరరావు దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిద్దు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో సిద్ధూ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పాల్గొనే నూజివీడు బహిరంగ సభను ఏలూరు జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల శ్రేణులు, ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు, మేధావులు, మహిళలు,విద్యార్థులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు బొడ్డపాటిపండుమాదిగ, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం విమానాశ్రయం అభివృద్ధికి పూర్తి సహకారం

**కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు..**

**2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ప్రధానమంత్రి సారథ్యంలో పదేళ్ళ లో 158కి పెంపు..**

**రాబోయే ఐదేళ్లలో మరో 50 ఏర్పోర్టులు..**

**రాజమహేంద్రవరం నుండి న్యూఢిల్లీ వరకు నూతన ఎయిర్ బస్సును ప్రారంభం..**




రాజమహేంద్రవరం, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజమహేంద్రవరం విమానాశ్రయం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం (మదురుపూడి) విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి నూతన ఎయిర్ బస్సును కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, రుడా చైర్మన్ వెంకట రమణ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామ కృష్ణ, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎపిడీ ఎస్. జ్ఞానేశ్వర్ లతో కలిసి విమాన నూతన సర్వీసును ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నుంచి ఢిల్లీకి నూతనంగా విమాన సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజమండ్రి ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి నేతృత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తూ అభివృద్ధి కోసం ముందుకు నడుస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నూతన ఎయిర్ పోర్టులకు ప్రతిపాదనలు, ఇప్పటికే ఉన్న ఎయిర్పోర్టులకు మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు నుండి ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా సాగుతున్నామన్నారు.

స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభ్యర్థన మేరకు దేశ రాజధాని ఢిల్లీకి ఎయిర్ బస్ సర్వీసులు ప్రారంభించుకుంటున్నా మన్నారు. అదేవిధంగా డిసెంబర్ ఒకటో తేదీన రాజమండ్రి నుండి వాణిజ్య కేంద్రమైన ముంబాయికినేరుగా విమానయాన సర్వీసు ప్రారంభించుకున్నామని తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల ప్రజలకు అంతర్జాతీయంగా దూరప్రాంతాలకు ప్రయాణించేందుకు ఈ ఎయిర్ బస్ ఏర్పాటు వలన ఎంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం నుండి హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్ నగరాలకు కనెక్టివిటీ ఉందన్నారు. రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మిల త్వరలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోక తీసుకురానున్నామన్నారు. రాజమండ్రి నుండి తిరుపతి తో పాటు గుజరాత్ లోని అహ్మదాబాద్ , జైపూర్ , వారణాసి, షిర్డీ వంటి నగరాలకు కూడా విమాన సౌకర్యాన్ని కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే విశాఖపట్నం, తిరుపతి రాజమండ్రి, విజయవాడ , కడప ఎయిర్ పోర్ట్ ల నుండి నూతన ఎయిర్ బస్సులనుప్రారంభించుకున్నామన్నారు..ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూటికి నూరు శాతం కృషి చేస్తానన్నారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో గత పదేళ్ళ లో 158 విమానాశ్రయాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మరో ఐదు సంవత్సరాలలో దేశంలో 50 నూతన ఎయిర్ పోర్ట్ లను నిర్మించే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఆలోచనలు చేస్తున్నామన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు అమెరికా వంటి అంతర్జాతీయ సర్వీస్ లను వినియోగించుకోవాలంటే వారు విశాఖపట్నం, విజయవాడ వెళ్ళవలసిన అవసరం లేదని, రాజమండ్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూఢిల్లీ, ముంబై సర్వీస్ లో ద్వారా తమ ప్రయాణి మార్గాలు సులభమై సమయం ఆదా అవుతుందన్నారు. 180 మంది కూర్చుని ప్రయాణం చేసే ఎయిర్ బస్సులు ప్రారంభించుకుంటున్నామని దీనివలన రెవెన్యూ కూడా పెరుగుతుందన్నారు. దేశంలోచిన్న చిన్న నగరాల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎయిర్ పోర్ట్ లో అభివృద్ధి జరిగిందన్నారు.

రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ త్వరలో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రాజమహేంద్రవరానికి యావత్ భారతదేశంతో విమాన సర్వీసులను అవసరమయ్యే ఆవశ్యకత ఉందన్నారు.ఆ దిశగా రాజమహేంద్రవరం నుండి తిరుపతి, వారణాసి ,షిరిడి వంటి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేయాలని ఎంపీ సూచించారు. రాజమహేంద్రవరం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని,అమరావతి అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, రహదారుల మరమత్తులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులకు సహకారం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలోకాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, రుడా చైర్మన్ వెంకట రమణ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామ కృష్ణ, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు , ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎపిడీ ఎస్. జ్ఞానేశ్వర్ ఆర్డీవో కృష్ణనాయక్, ఎయిర్పోర్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 12 : పాలమూరు కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తమ సమస్యలపై ధర్నా చేపట్టింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య మాట్లాడుతూ రైతుకు చట్టబద్ధంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, ఎకరాకు పంట రుణం రెండు లక్షలు ఇవ్వాలని, రైతులను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు అన్నారు. తప్పుడు కొలతలు, రికార్డుల్లో తప్పులు రాసి రైతులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా అసైన్మెంట్, ఆర్ ఓ ఆర్, సీలింగ్ యాక్ట్, ఆర్టిఏ చట్టాలను ధిక్కరించిన రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి భీమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించి యాప్ లో పొందూపరచాలి: జిల్లా కలెక్టర్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 12: గురువారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాలు ఫోటో లను సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరాచాలని తెలిపారు. సర్వేకు ఒకరోజు ముందు ఆ గ్రామంలో చాటింపు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు

### నగరంలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ..



రాజమహేంద్రవరం, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలోని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వాటిని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు హెచ్చరించారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎన్ ఆర్ పి ఎస్ సత్య కుమార్ మరియు టీం సభ్యులు గురువారం నగరంలో ఆర్.ఆర్. స్కానింగ్ సెంటర్, జూపిటర్ స్కానింగ్ సెంటర్ ,లూసిడ్ మెడికల్ డయాగ్నస్టిక్స్, సుధా స్కానింగ్ సెంటర్లను లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్ల రికార్డులు, నివేదికలు, ఫారం ఎఫ్ లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థలింగ నిర్ధారణ చట్టం నిబంధనలను స్కానింగ్ సెంటర్ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని,అలా పాటించని సెంటర్స్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, ధరలు పట్టికలను ప్రదర్శించాలని సూచించారు. అలాగే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు పీసీపిఎన్డిటి చట్టంపై అవగాహన కల్పించారు. స్కానింగ్ చేసిన ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలు సంబంధిత ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆ వివరాలను నమోదు చేయని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో సత్యకుమార్, వెంకటరమణ, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సిఎంకప్ ఆటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల..డిసెంబర్ 12(వాయిస్ టుడే)మొయినాబాద్ , శంకర్ పల్లి మండలలకు సంబంధించిన మండల స్థాయి సీ.ఎం కప్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, వారితోపాటు నాయకులు షాబాద్ దర్శన్, వేణుగోపాల్,లక్ష్మణ్ ,మహేందర్ ముదిరాజ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాఘవరెడ్డి, రాజు గౌడ్, ప్రవీణ్, వివిధ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి: సీపీఎం



మిర్యాలగూడ డిసెంబర్ 12 (వాయిస్ టుడే): మిర్యాలగూడ మున్సిపాలిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలో గత సంవత్సర కాలంగా అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద మిర్యాలగూడ పట్టణానికి 57 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని, అగ్రిమెంట్ కూడా జరిగిందని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందే ఈ నిధులు మంజూరు కాగా ఎన్నికల కోడ్ రావడంతో పనులను నిలిపివేశారని ఎన్నికలు పూర్తయి సంవత్సరం కావలసిన ఇప్పుడు వరకు ఆ పనులు చేపట్టలేదు అన్నారు. ఈ పథకం కింద ప్రధానంగా రోడ్లు డ్రైనేజీ వీధి దీపాల ఏర్పాటు ఉన్నాయని ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమృత్ పథకం కింద మంజూరైన 11 నీటి ట్యాంకులను వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అనేక వార్డులలో రోడ్డు డ్రైనేజీ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని టెండర్లు కూడా పూర్తి చేశారని ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు వెంటనే ఆ పనులను చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. రాజకీయ వివాదాల కారణంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం కూడా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్ఎస్పి క్యాంపులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ ఒకటో కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సిఐటియూ నాయకులు గుణగంటి రామచంద్ర తదితరులు ఉన్నారు.

# ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యు ఈ ఏ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్

**గల్ఫ్ కార్మికుల పునరావాసం కోసం నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేసిన ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు..**

**విదేశాల నుంచి వాపస్ వచ్చినవారి పునరావాసం, పునరేకీకరణకు కృషి**

**వ్యవసాయం - వాతావరణ మార్పులు - వలసలకు ఉన్న సంబంధంపై అధ్యయనం**



తెలంగాణ రాష్ట్రంలో నీటిపారుదల సౌకర్యం తక్కువగా ఉన్న ప్రాంతాలలో వాతావరణ మార్పుల (క్లయిమేట్ చేంజ్) పరిస్థితులను తట్టుకునే విధంగా వలసదారులు, దుర్బలమైన (హాని పొందడానికి అవకాశము వున్న) కుటుంబాల స్థితిస్థాపకత (రెజిలియెన్స్) ను మెరుగుపరచడం కోసం ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు రెండు జిల్లాలను ఎంపిక చేశాయి. గల్ఫ్ వలసల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాను, అంతర్గత వలసల నేపథ్యంలో నారాయణపేట జిల్లాను ఎంపిక చేశారు. నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సిరికొండ మండలం మల్లారం, న్యావనంది, దర్పల్లి మండలం దుబ్బాక, హొన్నాజీపేట గ్రామాలను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. అనిశ్చిత వర్షపాతం, వరదలు, కరువులు తదితర వాతావరణ కారణాల వలన ప్రజలు తరచుగా వలస వెళ్లాల్సి వస్తున్న విషయంపై ఈ ప్రాజెక్టు దృష్టి సారిస్తుంది.

ఐక్యరాజ్య సమితి అనుబంధ విభాగాలైన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ (ఎఫ్ఓఏ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) లు మైగ్రేషన్ మల్టీ-పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ (ఎంఎంపిటిఎఫ్) మద్దతుతో రెండు సంవత్సరాల కార్యక్రమం (ప్రాజెక్టు) ను అమలు చేయాలని సంకల్పించడం పట్ల. ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్. హర్షం వ్యక్తం చేశారు.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు:**

1. వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయంపై స్థానిక సామర్థ్యాలను నిర్మించడం, దానికోసం పెట్టుబడి పెట్టడం
2. వలస మద్దతు సేవలను బలోపేతం చేయడం
3. తిరిగి వచ్చిన వారిని సమీకరించడం, పునరేకీకరణ చేయడం వారు పంపిన డబ్బును సక్రమంగా వినియోగించే విధంగా (ఛానెలింగ్) చేయడం
4. స్థిరమైన జీవనోపాధికి గ్రామీణ యువతకు తోడ్పాటు అందించడం
5. లింగ సమానత్వం, మహిళా సాధికారత కోసం కృషి చేయడం

**ముఖ్య లబ్ధిదారులు:**

1. మహిళలు రైతులుగా, వలస కుటుంబాల సభ్యులుగా లబ్ది పొందడం
2. యువజన సంఘాలు
3. చిన్న, సన్నకారు రైతులు
4. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు
5. స్వయం సహాయక బృందాలు
6. తిరిగి వచ్చిన వలసదారులు..




## కరీంనగర్‌లో ఆటోలో బంగారు ఆభరణాలు గల హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయిన మహిళ

### గంటల వ్యవధిలో ఆటోను గుర్తించి 10 తులాల బంగారు ఆభరణాలు గల బ్యాగ్ ను స్వాధీనం చేసుకుని భాదితురాలుకు అప్పగించిన వన్ టౌన్ పోలీసులు

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ భర్త గణేష్ తో కలిసి కరీంనగర్ లోని ఒక పెళ్లి వేడుకకు హాజరైంది. తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్ కు ఆటోలో ప్రయాణించింది. ఆటో దిగి బస్ స్టాండ్ లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచి దిగిందని గ్రహించి అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్ల కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజ్,ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. భాదితురాలకు అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందజేశారు. బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నీ అభినందించి రివార్డు అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### మాలమహానాడు అధ్యక్షులు పూల రవీందర్



బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ ఏర్పాటుచేసిన ఎస్సీ కుల సంఘాల అభిప్రాయ సేకరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు తరపున వినతి పత్రం ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీం కి అందజేసిన పూల.రవీందర్ నవతన్, దాసరి.శ్రీనివాసు, అఖిల్ బాల. ఈ సందర్భంగా పూల రవీందర్ షమీం అక్తర్ తో అభిప్రాయాలు తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది కేవలం రాజకీయ కుట్రలో భాగంగా దళిత, గిరిజన, బహుజన రాజ్యం రావద్దని కేవలం అగ్రవర్ణ పార్టీలకు చెందినటువంటి రాజకీయ నాయకులు చేసేటటువంటి రాజకీయ కుట్రని అదేవిధంగా క్రిమిలేయర్ పద్ధతి తీసుకువచ్చి దళితులను ఇంకా మోసం చేసే అణిచివేతకు గురి చేసే విధంగా కుట్రలు పన్నుతున్నారని, దానికి ఉదాహరణ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి విధానమే అని, ఈ డబ్ల్యూ ఎస్ వారి పర్సంటేజ్ 6% ఉంటే 10 శాతం వారికి రిజర్వేషన్ ఇవ్వడం అన్యాయమని అదే 30% ఉన్నటువంటి దళితులకు 15% రిజర్వేషన్ ఇచ్చి కొట్టుకునే విధంగా చేసి ఎప్పటికీ దళితులు రాజ్యాధికారం దిశగా వెళ్లొద్దని కుట్రలో భాగమే ఈ ఎస్సీ వర్గీకరణ అంశమని కావున ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఆపాలని తెలియడం జరిగింది.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 12: గ్రూప్ 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు.గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానం పై చీఫ్ సూపర్డెంట్లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 15 మరియు 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాల్లో 13465 మంది అభ్యర్థులు గ్రూప్ టు పరీక్షకు హాజరుకానున్నారు అని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల 100% బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్లు అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును సరిచూసుకోవాలన్నారు.అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడి కార్డును తప్పనిసరిగా సరి చూడాలన్నారు. ఉద్దేశించిన రూట్ లో మాత్రమే ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ పత్రాలు తీసుకువెళ్లాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వార్డులు, రూట్ అధికారులు, అబ్జర్వర్లు,ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392919706 మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుచేసిన 040-23542185,040-23542187 టోల్ ఫ్రీ నెంబర్లకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలనికోరారు.

ఈ అవగాహన సదస్సు లో గ్రూప్ 2 పరీక్షల కన్వీనర్ హరికృష్ణ డీఎస్పీ ఏఆర్ సత్యనారాయణ ( గ్రూప్ 2 పరీక్షల పోలీస్ నోడల్ అధికారి ) సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో సామాజిక సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 12: గురువారం స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ రోటేరియన్ జూలూరు కృష్ణమూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా దృక్పథంతో రోటరీ క్లబ్ ద్వారా విద్య, వైద్యం, పర్యావరణం వంటి అంశాలలో సమాజ చేయడం జరుగుతున్నాయని కొనియాడారు. మున్ముందు కూడా రోటరీ క్లబ్ ద్వారా సమాజ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, రొటీరియన్ కోరే చంద్రమౌళి వరంగల్, జి.జ్ఞాన ప్రకాష్ అసిస్టెంట్ గవర్నర్, క్లబ్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి సబ్బని కృష్ణ హరి, సీనియర్ రోటీరియన్ శ్రీశైలం, ప్రోగ్రాం చైర్మన్ పి.సత్యం, ధనుంజయ, బాలకిషన్, నాగభూషణం, డి.వి. వెంకటరాజం, భాస్కర్, జైపాల్ రేడ్డి , చంద్రశేఖర్, హెచ్.ఎన్.రెడ్డి, శంకర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలి


కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 12: గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్ మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంతవరకు జరిగిన గ్రూప్స్ పరీక్షలను విజయవంతం చేయడం జరిగాయని, ప్రస్తుతం జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను కూడా జాగ్రత్తగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులను వేగవంతంగా నిశితంగా పరిశీలన చేసి పరీక్ష హాలులోకి పంపించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు కేటాయించిన సిబ్బందిని వారి విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో తెలిపిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.సి. ఒ. డాక్టర్ విజయ్ కుమార్, అడిషనల్ ఆర్.సి.ఒ. శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి, డిసెంబర్ - 12 ( వాయిస్ టుడే) వేములపల్లి మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పి.ఎం.టి.ఏ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు గురువారం నాడు ప్లకార్డులు, నల్ల బ్యాడ్జీలు ధరించి తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. గత దశాబ్దపు కాలంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమతమౌతు అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పేర్కొంటూ ప్రధానంగా 010 చెల్లించాలి. తమను విద్యాశాఖలో విలీనం చేయాలి. ఓకే నోటిఫికేషన్ క్రింద నియామకమైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నేషనల్ సర్వీస్ కల్పించాలి. హెల్త్ కార్డులను అందించాలి. మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి. ప్రమోషన్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీనా సుజాత, పి.ప్రసాద్, పి.అంజయ్య, ఎస్.బ్రహ్మం, ఎం.ఉపేందర్, ఏ.జానకి రాములు, ఎస్.రవీందర్, బి.మల్లేష్, వి.కిరణ్, వి.రవీందర్, టి.మీనా కుమారి, పి.పురుషోత్తం, రామ కమలహాసన్, నాబా మున్నీసా, షబానా, అంజూమ్, చంద్ర, లక్ష్మి, రాజేష్, ఖలీల్, కోటేష్ పాల్గొన్నారు.

## నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 12: తెలంగాణ ప్రజాప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం-వారి సంరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్యశాఖావారి చొరవతో చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన 108 వాహనాన్ని గౌరవ ఐటీడీఏ పీవో రాహుల్ సమన్వయంతో రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్యాధికారులు డా,. దివ్యగారు,నగేష్ ఇతర సంబధిత అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది బాబూరావు,ఉమారాణి, శ్రీదేవి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 13 డిసెంబరు 2024

# నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 12: ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే ను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నచో అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తులు యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మండల గ్రామస్థాయిలో ఎన్ని దరఖాస్తులు ఉన్నవి నివేదికలు తయారు చేసుకొని ఎక్కువ దరఖాస్తులు ఉన్నచోట సర్వేకు అదనపు సిబ్బందిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం కొత్తగూడెం ఆర్డీవోలు ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థలం గుర్తించి త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మించాలని అధికారులను



ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15,16 తేదీలలో గ్రూప్ టు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు.

జిల్లాలో మొత్తం (13465) మంది అభ్యర్థులు (38) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (38), డిపార్ట్మెంటల్ అధికారులు (38), అబ్జర్వర్ లు (40), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (12), బయోమెట్రిక్ అధికారులు (43), ఐడెంటిఫికేషన్ అధికారులు (134), ఆరు రూట్లలో ఆరుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.

పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. 40% డైట్ చార్జీలు పెంచినందున పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.

# భూమాత దరఖాస్తుల ను పరిష్కరించాలని తహసిల్దార్ ఆఫీస్ ముందు దర్న



ఖమ్మం, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ) భూమాత చట్టాన్ని (ధరణి) ఆమోదించి, ప్రజాపాలనలో వచ్చిన భూ దరఖాస్తులను విచారించి వాస్తవ సాగు దారులందరికీ పాసు పుస్తకాలివ్వాలి. ఇప్పటికే లక్షలాది మంది ఏడాది కాలంగా ఈ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ కార్యాలయాలు, సివిల్ కోర్టుల చుట్టూ చెప్పుల రిగేలా తిరుగుతున్నారు. కౌలుదారులకు హక్కులు కల్పించాలి. ప్రస్తుత శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నందున ఈ పథకాల్ని ఆమోది ంచేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. అలాగే ముసాయిదాలోని లోపాలను సరిచేయాలి. రాష్ట్రానికి వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు నిర్వహించాలి. పంటల విధానాన్ని రూపొందించి రాష్ట్రాన్ని దిగుమతుల నుండి రక్షించాలి. నకిలీ విత్తన వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. నకిలీ విత్తన వ్యాపారం సజావుగా సాగిపోతునేవుంది. రైతులు నష్ట పోతూనే ఉన్నారు. సంస్థాగతంగా, చట్ట పరంగా చేపట్టాల్సిన చర్యలు శూన్యం.ప్రధానంగా ఆత్మహత్యల నివారణకు, కౌలుదారులకు చట్టపరమైన రక్షణ కల్పించాలి. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పనతో పాటు చట్టాల్లో మార్పు చేయాలి. 65 ఏండ్లు దాటిన రైతులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి. రైతు బీమాలో మార్పు చేయాలి. జిల్లా స్థాయిలో అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటు చేసి రైతులెదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలి. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగంలోనే కాదు, ప్రజల్లోనూ విశ్వాసం కోల్పోతుంది ఈ ఈ సందర్భంగా జిల్లానాయకు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడాడు .కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ తెలంగాణ రైతు సంఘం నాయకులు ఎర్రబోయిన గోవిందరావు కూచిపూడి మధు సిఐటి రాష్ట్ర నాయకులు వై విక్రమ్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మీరా, పడగల్ నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు కే గౌస్మియా, తాటికొండ ను,శ్రీనివాసరావు కార్మిక సంఘం నాయకులు బత్తిని ఉపేందర్ జిల్లా కార్మిక సంఘ నాయకులు ముదాం శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు అనంతరం వినతిపత్రం డిప్యూటీ ఎమ్మార్వో కి సమర్పించనైనది

# ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: జేఏసీ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 12: తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల జేఏసీ (టీ జీ ఇ జెఎసి)

స్థానిక సూర్య ప్యాలెస్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం లో జేఏసీ చైర్మన్ అమరానేని రామారావు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర జేఏసీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసి 54 డిమాండ్లతో కూడిన సమస్యలను చర్చించడం జరిగినది. వీటి పై వారు స్పందిస్తూ విడుతలవారీగా సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారు. దానిపై రాష్ట్ర జేఏసీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి యావత్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ఆ సమావేశం వివారాలను ఇదివరకే తెలియజేయడం జరిగింది కానీ కొత్త బిచ్చగాడికి పొద్దేరుగదు అన్నట్లు గత ప్రభుత్వం ఉద్యోగ జేఏసీ ని నిర్వీర్యం చేస్తు ఉంటే ఆనాడు ప్రభుత్వం తో పోరాడాల్సింది పోయి భయపడి ఉద్యోగాన్నే వద్దనుకుని రాజీనామా చేసిన వెళ్ళిపోయిన వ్యక్తి ఈరోజుప్రభుత్వం మారగానే ప్రభుత్వంలో పెద్దలందరు నా సహోదరులే అని చెప్పి భయభ్రాంతులకు గురిచేసి కొంతమంది ఉద్యోగస్తులను జేఏసీ పేరుతొ, స్వయం ప్రకటిత సంఘాల పేరుతొ ఆకర్శించే ప్రయత్నం చేస్తున్న లచ్చిరెడ్డి గతాన్ని గుర్తేరిగి ప్రవర్తిస్తే బాగుంటుంది. నీకు ఏ అధికారముందని వీఆర్వో లను వెనక్కి తీసుకొస్తానని, రెవెన్యూ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తానని చెప్తున్నావో వారికి స్పష్టతనివ్వాలని, రాష్ట్రం లో ఉద్యోగస్తుల సమస్యలుముఖ్యమైనవి 54 ఉండగా అందులో ఏది సమస్య కానట్టు కేవలం ఉద్యోగస్తులను గందరగోళం చేయడమే ముఖ్యమైన ఎజెండా పెట్టుకొని నీ రాజకీయ లబ్ది కోసం, నీ స్వార్ధం కోసం కాంట్రాక్ట్, ఔట్సోసింగ్ ఉద్యోగులను నీ అబద్ధాలతో లొంగతీసుకోవడం సమంజసం కాదు. వారి జీవితాలతో చెలగాటం ఆడటం ఏ



మాత్రం నీకు తగదు అని, సమస్యలను పరిష్కరించే తెగువ నీలో లేదు అని హెచ్చరించారు.

కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వద్దకు సమస్యలను తీసుకెళ్ళేది నిబద్ధత కలిగిన నాయకులు మారం జగదేశ్వర్, ఏలూరి శ్రీనివాస్ చె ఏర్పడిన టీజీ జేఏసీమాత్రమే కానీ ఇటువంటి స్వయంప్రకటిత నాయకత్వంకి ఎప్పటికి ఉద్యోగుల సమస్యల పై చిత్తశుద్ధితో ఉండరని ఉద్యోగస్తులు అర్ధంచేసుకోవాలని అన్నారు.

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ టి ఆర్ ఈ ఎస్ ఏ కార్యదర్శి దొడ్డా పుల్లయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినదే ముల్కి నినాదం నుంచిఅటువంటిది చోళ్లుల కాలంనుంచి ఉన్న రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడం మూలంగా గ్రామాలలో విజిలెన్స్ వ్యవస్థ లేకుండా పోయింది అందువల్లనే వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పై జరిగిన దాడే నిదర్శనం. అలా కాకుండా ఉండటానికి ప్రస్తుత ప్రభుత్వం చేపట్టబోయే నూతన రెవిన్యూ సంస్కారణాలను స్వాగతిస్తున్నాం అని తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే పదోన్నతులు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వి ఆర్ ఎస్ తీసుకొని ప్రభుత్వం మారగానే ఉద్యోగం కావాలని వచ్చిన ఒక అధికారి ప్రభుత్వ గుర్తింపు లేని ఉద్యోగులతో ఒక జేఏసీ ని ప్రకటించి ఉద్యోగస్తులను అయోమయానికి గురించేస్తున్నారు. ఆయనే ప్రభుత్వం అన్నట్టు వ్యవహరించడం తగదని, ఉదోగుల ప్రేమతో ఆధరాభిమానాలతో క్షేత్ర స్థాయిలో గెలిచి ముందుకెళ్లాలని హితావు పలికారు.కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టీజీవో జిల్లా కార్యదర్శి మహేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, టి ఆర్ ఇ ఎస్ ఏజిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పి ఆర్ టి యు జిల్లా బాధ్యులు జహంగీర్ షరీఫ్, ఎస్ టి యు బాధ్యులు మంగీలాల్, జిటిఏ బాధ్యులు లాల్సింగ్, ఎం పి ఓ ల సంఘం బాధ్యులు శ్రీనివాస్, మునిసిపల్ సంఘ బాధ్యులు అశోక్ చౌహన్, సిపిఎస్ యూనియన్ సంఘ బాధ్యులు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం బాధ్యులు వంశీకృష్ణ, జూనియర్ అధ్యాపకుల సంఘం బాధ్యులు బండి వెంకటేశ్వర్లు, పంచాయత్ రాజ్ యూనియన్ బాధ్యులు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. నాలుగవతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాషా, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వనమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్ అకాడమీ ఏర్పాటుతో క్రీడాకారుల్లో కొత్త ఆశలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం రోజున మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీని స్థానిక శాసన సభ్యులు గడ్డం వినోద్ ప్రారంభించానున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఈ అకాడమీని ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలంగా క్రికెట్ క్రీడాకారులకు సరైన శిక్షణ లభించడం లేదన్న కారణంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బాద్యులు పైడిమల్ల నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్, గౌతమ్, రాజేష్ గౌడ్, రాజేష్ అహోరాత్రులు కష్టపడి ఈ అకాడమీ ఏర్పాటులో సఫలీకృతం అయ్యారు. సబ్ జూనియర్ స్థాయి నుండి సీనియర్ స్థాయి వరకు ఈ అకాడమీలో శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేశారు. నిపుణులైన శిక్షకులతో ఔత్సాహిక క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అకాడమీ నిర్వాహకులు తెలిపారు.



# జగిత్యాల జిల్లా లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మరియు ఎర్దడి గ్రామంలో పాటు మెట్ పెల్లి మండల వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు.

జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తామని తెలిపారు. ఎర్దండి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి.కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. కలెక్టర్ వెంట,హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్లం కిరణ్ వర్ధంతి సభ

## హాజరవుతున్న అల్లం నారాయణ



మిర్యాలగూడ డిసెంబర్ 12 (వాయిస్ టుడే): అల్లం కిరణ్ 17వ వర్ధంతి సభను మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్లో 13వ తేది శుక్రవారం 12 గంటల నుండి సభ నిర్వహిస్తున్నట్లు అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అల్లం కిరణ్ ఆలోచన విధానానికి తగ్గట్టుగానే 2009 నుండి విద్యార్థులకు శాస్త్ర దృక్పథం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఒక మిత్రుడిగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తూ వస్తున్నామని, గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ మరియు భారతదేశంలో పేదరికం గల కారణాలు నిర్మూలన అంశాల పట్ల ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించామని మొత్తం 75 మంది విద్యార్థులకు బెస్ట్ సైన్స్ స్టూడెంట్ గా ఎంపిక చేసి వారికి మెమొంటో మెడల్స్ ప్రముఖుల చేతుల మీదుగా అందివ్వడం జరుగుతుందని, ఈ సంవత్సరం అమెరికాలో అల్లం కిరణ్ పేరు మీదుగా అవార్డ్ ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ నవలా రచయిత అల్లం రాజయ్య ఎనిమిది మంది సైంటిస్టులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు మేధావులు పత్రికా విలేకరులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# ఆహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దు

## బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ): వసతి గృహంలో ఉండి చదివే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం నయా బజార్ లోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, డార్మెటరీ లను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ కు వస్తున్న గుడ్లు, ఇతర సరకుల నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న డైట్ మెనూ, బెడ్స్ సౌకర్యం, తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహానికి ఉన్న అత్యవసర అంశాలపై నివేదిక అందించాలని వసతి గృహ వార్డెన్ సైదులు కు సూచించారు. 10 రోజులలో పూర్తి చేసే మరమ్మత్తులు, దోమల తెర, పెయింటింగ్ మొదలగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వసతి గృహంలోని విద్యార్థులకు అవసరమైన బ్లాంకెట్, ఇతర పరికరాలు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత లోపాలు ఎవైనా ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది ఉండదని, వసతి గృహానికి వస్తున్న బియ్యం నాణ్యత అంశంలోనూ రాజీ పడవద్దని, నాణ్యమైన సరుకులు, బియ్యాన్ని మాత్రమే ఆమోదించి వాటిని వినియోగించి పిల్లలకు ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.వసతి గృహంలోని విద్యార్థులకు బంకర్ బెడ్స్ అందించేందుకు టెండర్లు పిలవాలని, వెంటనే పిల్లలకు బ్లాంకెట్ లు అందించడం జరుగుతుందని అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు

### రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీఓ వాల్మీకి కిషోర్

ముదిగొండ మండలం డిసెంబర్ 12 వాయిస్ టుడే: త్వరలో జరనున్న గ్రామపంచాయతీ ఎన్నికల కు గాను మండల పరిషత్ గుర్తించిన పోలింగ్ బూతులను ఆమోదింప చేసేందుకు గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల మండల స్థాయి నాయకులు సమావేశం నిర్వహించారు యు ఓపి ఆర్ డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముదిగొండ మండలంలో 246 పోలింగ్ బూత్ లను గుర్తించామని హై స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో అన్ని ఒకే పరిధిలో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు యు ఓపి ఆర్ డి వివరించారు గతంలో పాఠశాలలకు ఆనుకొని ఉన్న గ్రామపంచాయతీలు వంట గదులు ల నుండి తొలగించినట్లు ఆయన వివరించారు గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల బూతులు కంటే ఈ ఎన్నికలు ప్రత్యేక రీత్యా పోలీస్ బందోబస్తు మరియు రిటర్నింగ్ ఆఫీసర్ అబ్జర్వర్ లు ఉన్నత స్థాయి అధికారులు పరిశీలన కు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు వీటిని అఖిలపక్ష నాయకులు ఆమోదింప చేశారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బంకా మల్లయ్య సిపిఎం పార్టీ నాయకులు ఎం దామోదర్ కోలేటి ఉపేందర్ టిడిపి నాయకులు కనపర్తి వీరబాబు మరియు మండల పరిషత్ సూపరింటెంట్ సిబ్బంది పాల్గొన్నారు



## ఆదర్శవంతంగా ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కూసుమంచి, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే) ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కూసుమంచి మండలం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించేందుకు గల అవకాశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మించేందుకు మంచి స్థలం ఉండాలని అన్నారు. ప్రజలు వచ్చి ఇక్కడ నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని అన్నారు.

మేస్త్రీలకు అవసరమైన శిక్షణ కూడా ఇదే ప్రాంతంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మోడల్ హౌస్ సంబంధించిన ఫ్లెక్సీలు ఇంటి శంకుస్థాపన బోర్డు పక్కనే ఏర్పాటు చేయాలని అన్నారు. లబ్దిదారుల ఎంపిక జరుగుతున్నదని, మరో నెల రోజుల తరువాత ఇండ్ల గ్రౌండింగ్ జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ నరసింహా రావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఇన్చార్జి తహసిల్దారు డి. కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

ఖమ్మం ,డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ): పదహారేండ్ల వెలువల పోరాడి భౌగోళిక తెలంగాణ సాధించిన ఉద్యమకారులందరికి ఆరు హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులందరికీ ఇళ్ల జాగాను ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం నగర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 60 ఏళ్ల ఆకాంక్ష పదహారేండ్ల నిర్మాణాత్మక పోరాటం ఆరేండ్లు వెల్లువలా అనేకమంది ఉద్యమకారులు తమ జీవితాలను ఉపాధిని ఉద్యోగాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమించయాని ప్రజల ఉద్యమ ఫలితంగా ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో గత ప్రభుత్వ ఉద్యమకారులు విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు 250 గజాలు ఇళ్ల స్థలాన్ని ఇస్తామని హామీ చేసిందని ఆ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే సంవత్సరం దాటిన ఉద్యమకారులను విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఉద్యమకారులకు జర్నలిస్టులకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ ని చేయాలని కోరారు ఎన్నో ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని కాంగ్రెస్ విధానాల వల్ల ప్రజల్లో కాంగ్రెస్పై విశ్వాసం కోల్పోతుందని ఆయన సందర్భంగా అన్నారు ప్రభుత్వ వైఫల్యాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు శిరోమణి మంగతాయి శోభ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## కోహెడలో వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం శ్రీ లక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వేద వాస్తవ్యులు పొన్నం అంజయ్య కుమారుడు రాజేంద్రప్రసాద్ – ప్రియాంకల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చెయ్యాలి

ముదిగొండ డిసెంబర్ 12 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. గత ముప్పై సంవత్సరాల నుంచి మాదిగ సమాజం మందకృష్ణ మాదిగ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి–యం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు) నేతృత్వంలో యస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరగని పోరాటాన్ని ఎందరో అమరుల త్యాగాలు చేసిన సంగతి తమరి దృష్టికి తీసుకువస్తున్నాము. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ రిజర్వేషన్లు దళితుల లోని అన్ని వర్గాలకు అవకాశాలు రావడం లేదు. రిజర్వేషన్లు పొందుటలో వెనకబడిన మాదిగ–మాదిగ ఉపకులాలు తమ హక్కులకోసం రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేయడంలో 1996 లో ఏర్పాటు చేసిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ పూర్తి వివరాల తో ఎస్సీ వర్గీకరణ న్యాయ మైనది అని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు జరిగింది

వర్గీకరణ అములుతో 2000 నుండి 2004 వరకు వెనకబడిన మాదిగ ఉపకులాలు లబ్ధిపొందడం జరిగింది. కాని రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని 2004లో సుప్రీంకోర్టు వర్గీకరణ చట్టాన్ని రద్దు చేసింది. యం. ఆర్.పి.ఎస్. పోరాటం తో 2007 లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమీషన్ వర్గీకరణ అమలు చేయాలని సిఫార్సు చేయడం జరిగింది. కానీ 17 సంవత్సరాలు గా అమలు కాలేదు. 1950 నుండి 2000 వరకు, 2000–2004 వరకు వర్గీకరణ అమలు' కాబడిన కాలం మినహాయించి 2004 నుండి 2024 వరకు దళితుల లో అత్యధిక జనాభా కలిగిన మాదిగ– మాదిగ ఉప కులాలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో తీవ్రంగా నష్టపోయారు. ఆగస్టు 01, 2024 రోజున ఎస్సీ రిజర్వేషన్ల




వర్గీకరణ డిమాండు న్యాయబద్ధమైనదని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ఆయా రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చు అని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును ఇచ్చింది. ఈ తీర్పును స్వాగతిస్తూ వెనువెంటనే దేశంలో అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము, సరైన ఎంపరికల్ డాటాను సేకరించి ఆలస్యం చేయకుండా వెంటనే వర్గీకరణ అమలు చేయవలసిందిగా కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు అయ్యే వరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు గానీ, కొత్త నోటిఫికేషన్లు గానీ ఇవ్వరాదని విజ్ఞప్తి చేస్తున్నాము. తరతరాలుగా అణచివేతకు గురవుతున్న మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి రిజర్వేషన్ల ఫలాలు అందరికీ న్యాయబద్ధంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయ్యాలని కోరుకుతున్నాము. ఈ కార్యక్రమంలో యం ఇ ఫ్ జిల్లా నాయకులు బొడ్డు సంజీవరావు మాదిగ, యం ఎస్ పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరరావు మాదిగ యం ఎస్ పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, యం ఎస్ పి మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ,ముదిగొండ యం ర్ పి ఎస్ అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి ఇరుకు రమేష్ మాదిగ, యంద్రతి నాగరాజు మాదిగ, నారాపంగు కిరణ్ మాదిగ,లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,ఆడప నాగేంద్రబాబు మాదిగ,బొడ్డు నాగరాజు మాదిగ దగ్గుపాటి రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### ఇళ్ల పట్టాలను అందించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, డిసెంబర్ 12 ( వాయిస్ టుడే ) రైల్వే మూడవ లైన్ క్రింద ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు, వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి గురువారం మంత్రి, రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైల్వే 3వ లైన్ క్రింద పూర్తిగా ఇండ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం కూడా అందించామని అన్నారు. నిర్వాసితులు ప్రభుత్వం అందించిన ఇంటి పట్టాలతో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, వీరికి అవసరమైన త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్తు మొదలగు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అమరావతి వెళ్ళే జాతీయ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఈ ప్రాంతంలో వస్తాయని, ఇక్కడ భూములకు మంచి ధరలు పెరుగుతాయని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు సమీపంలోనే నిర్మాణం అవుతున్నాయని, మీ పిల్లలు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఇక్కడ సమీపంలోనే కలెక్టరేట్ ఉన్నదని, వైద్య కళాశాల, ఆసుపత్రి వస్తాయని, ఈ ప్రాంతం చాలా విలువ కలిగిన ప్రాంతం అవుతుందని అన్నారు. ఖమ్మం నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాల్లో ఇళ్లను కోల్పోయే వారికి సైతం నగరం చుట్టూ మంచి స్థలాల్లో చూసి ఇంటి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కార్పొరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనము ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయగలరు

### కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ

తేదీ 12 డిసెంబర్ 2024 గురువారము రోజున కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య కురుమ, కురుమ పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ కడారి వీరయ్య కురుమ కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ తేది 14 డిసెంబర్ 2024 శనివారం రోజున హైదరాబాద్ కోకపేటలోని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘ దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనము ప్రారంభోత్సవము తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నరన్నారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యేగ్గె మల్లేశం కురుమ ఆధ్వర్యంలో జరగనున్న ఇట్టి కార్య క్రమమునకు ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, కర్ణాటక రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు సిద్ధరామయ్య కురుమ, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ అండ్ రవాణా శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్, పౌర సరఫరాల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ రాష్ట్ర మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు గారు, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కురుమ, హాజరు కానున్నారన్నారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమమునకు కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి కురుమ సోదరసోదరీమణులు సకాలంలోహాజరై విజయవంతం చేయగలరని కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమములో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కడారి రాయుడు కురుమ, డైరెక్టర్ ఈరెళ్ళ అంజయ్య, కడారి మల్లేశం, పెద్దిగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్– 12 ( వాయిస్ టుడే ) జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అబార్షన్లు ఎక్కడ జరుగుచున్నాయో చూసి, ఫిర్యాదులు నమోదు చేసుకొని అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. నెలకొకసారి తనిఖీలకు తగిన ప్రణాళిక తయారుచేసి కార్యాచరణ చేయాలని తెలిపారు. కేసులు ఎక్కువగా ఎక్కడ నమోదు అవుతున్నాయో దృష్టి పెట్టి అక్కడ ఆడ పిల్లల రక్షణ (సేవ్ ది గర్ల్ చైల్డ్) పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆడపిల్ల పట్ల వివక్షత పై చర్చ జరిపి చైతన్యం తేవాలన్నారు. టీచర్స్, పేరెంట్ సమావేశాల్లో ఆడ పిల్లల రక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఉదాహరణగా చూపాలన్నారు.

రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, బస్ స్టేషన్, మునిసిపల్ కార్పొరేషన్ తదితర జనసమ్మర్ద ప్రదేశాలలో హోర్డింగ్స్ పెట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో నందు పోస్టర్స్, కరపత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని అన్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారులు ప్రజలకు భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన పెంచి, ఆడపిల్ల పుట్టిన తల్లికి మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా గిఫ్ట్, స్వీట్ బాక్స్ లు పంచి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాలలో గల ఆశ లు గర్భిణీ స్త్రీ లను గుర్తించే క్రమంలో ఎవరైనా అబార్షన్ చేయించుకొంటే వారి పూర్తి వివరాలను తెలుసుకొని, అవగాహన కల్పించాలని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి, అబార్షన్ జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు



తీవ్రంగా ఉంటాయని అన్నారు. మన జిల్లాలో కాకుండా పక్క జిల్లాల నుండి ఆర్ఎంపి లు ఇక్కడ అబార్షన్ చేయిస్తున్నారని వారికి డాక్టర్లు సహకరించి, తగిన కమీషనలు ఇస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టి, తగిన అవగాహన కల్పించి ఆడపిల్లను రక్షించాలని అన్నారు. మండలంలో, గ్రామాల్లో, అన్ని శాఖ ల సమావేశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడాలని అన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సెల్ కె వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ సెల్ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు, ఆడపిల్ల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, ఫోగ్సి డా. రహేనా బేగం, డెమో సాంబశివరెడ్డి, జాగృతి ఎన్జిఓ కుముదిని తదితరులు పాల్గొన్నారు.